# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 236 (కాంప్లిమెంటరీ కాపీ) 15-5 - 2024 పేజీలు : 14

Digital Edition


ఏర్పాటు చేసి రుణం తీసుకుంటాం..
దాని ద్వారానే రైతు రుణమాఫీ
సన్న వడ్లు పండిస్తేనే రూ.500 బోనస్
రైతుల పంట ఉత్పత్తులు సేకరించి
రేషన్ షాపుల ద్వారా పేదలకు సరఫరా
వచ్చే పదేళ్లు రాష్ట్ర పాలనలోనే ఉంటా
ఫోన్ ట్యాపింగ్‌పై అసెంబ్లీలోనే చెబుతాం
ఏపీలో ఎవరు ముఖ్యమంత్రి అయినా
సత్సంబంధాలు పెట్టుకుంటాం
సమస్యలు శాశ్వతంగా
పరిష్కరించుకుంటాం
కేంద్రపాలిత ప్రాంతం విఫల ప్రయోగం
మండలాలు, రెవెన్యూ డివిజన్ల
హేతుబద్ధీకరణ చేశాకే జిల్లాలపై ఆలోచన
రాష్ట్రంలో 13 పార్లమెంటు స్థానాల్లో
గెలుస్తాం
ఆరు సీట్లలో బీఆర్ఎస్ డిపాజిట్లు
కోల్పోతుంది
మెదక్‌లో మాత్రమే ఆ పార్టీ పోటీ
ఇస్తుంది
కంటోన్మెంట్‌లో 20 వేల మెజారిటీ
వస్తుంది
మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం
రేవంత్‌రెడ్డి



# రైతు సంక్షేమ కార్పొరేషన్

మండలాలు, రెవెన్యూ డివిజన్ల హేతుబద్ధీకరణ చేయకుండా జిల్లాలను ఏర్పాటు చేసినా ఉపయోగం ఉండదు. ముందుగా మండలాలు, రెవెన్యూ డివిజన్ల రేషనలైజేషన్ చేపడతాం.
కేసీఆర్ ఇష్టానుసారంగా జిల్లాలు ఏర్పాటు చేశారు. కోటి జనాభా ఉన్న హైదరాబాద్‌నుఒక జిల్లా చేసి..
ఒకే నియోజకవర్గం ఉన్న వనపర్తినీ జిల్లా చేశారు.

**హైదరాబాద్, మే 14 :**

రాష్ట్రంలో రైతు సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కార్పొరేషన్ ద్వారా ఆదాయం చూపించి రుణం తీసుకుంటామని, దాని ద్వారానే రైతుల రుణమాఫీ అమలు చేస్తామని ప్రకటించారు. మంగళవారం తన నివాసంలో మీడియాతో ముఖ్యమంత్రి చిట్‌చాట్‌గా మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలు రాష్ట్రంలో ముగిసినందున ఇక పరిపాలనపైనే వందశాతం దృష్టి పెడతామని, బుధవారం నుంచి సచివాలయానికి వెళతానని చెప్పారు. ముందుగా తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంపై, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంపై ఫోకస్ చేస్తామన్నారు. వివరాలు 2లో



# ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ

తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కలిసిపోయాయి
బీజేపీని గెలిపించడానికి శ్రమించిన రేవంత్
ఆరేడు చోట్ల కాంగ్రెస్ తరఫున డమ్మీ అభ్యర్థులు
కేసీఆర్ బస్సుయాత్రతో రాజకీయాల్లో మలుపు
దేశంలో రెండు కూటములకూ మెజారిటీ రాదు
ప్రాంతీయ పార్టీలదే నిర్ణయాత్మక పాత్ర: కేటీఆర్

**సిరిసిల్ల/హైదరాబాద్, మే 14:**

తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కలిసిపోయాయని, ఆ రెండు పార్టీల వ్యవహారం ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్లుగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో ఆరేడు పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ బలహీనమైన, డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన జీవన్‌రెడ్డి కరీంనగర్‌లో పోటీ చేయాలనుకుంటే.. ఆయనను బలవంతంగా నిజామాబాద్‌లో పోటీ చేయించారని తెలిపారు. వివరాలు 2లో



# రాష్ట్రంలో 65.67 శాతం పోలింగ్

- భువనగిరిలో అత్యధికంగా 76.78 శాతం
- హైదరాబాద్‌లో అత్యల్పంగా 48.48 శాతం
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ వెల్లడి

– హైదరాబాద్

లోక్‌సభ 2024 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 65.67 శాతం పోలింగ్ నమోదైందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధికంగా భువనగిరిలో 76.78 శాతం నమోదు కాగా, అత్యల్పంగా హైదరాబాద్‌లో 48.48 శాతం ఓటింగ్ జరిగిందని పేర్కొన్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నల్లగొండ, మహబూబ్‌బాద్, ఖమ్మం తదితర పది జిల్లాల్లో 70 శాతానికిపైగా పోలింగ్ నమోదైందని వెల్లడించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజక వర్గాల్లో ఎప్పటిలాగే 50 శాతం లోపు పోలింగ్ జరిగిందని తెలిపారు. 2లో



# అన్నదాతకు అకాల వర్షాల దెబ్బ!

-వరి కోతల సమయంలోవానలు, వడగండ్ల పీడ
-'తడిసి' మోపెడవుతున్న ఖర్చులు
-ధాన్యాన్ని కాపాడుకోవటానికి రైతుల తంటాలు

హైదరాబాద్, మే 14 ):

అకాల వర్షాలు, వడగండ్లు అన్నదాతను అదనుచూసి దెబ్బతీస్తున్నాయి. పంట చేతికి వచ్చే సమయంలో రైతులకు తీరని నష్టం కలిగిస్తున్నాయి. రాష్ట్రంలో అకాల వర్షాలు మార్చిలో మొదలయ్యాయి. ఏప్రిల్‌లోనూ వెంటాడాయి. ఇప్పుడూ పలు జిల్లాల్లో కురుస్తున్నాయి. మార్చిలో నాలుగు రోజుల పాటు కురిసిన అకాల వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు లెక్క తేలింది. వివరాలు 2లో



# వారణాసిలో మోడీ నామినేషన్

- ప్రతిపాదకులు ఆ నలుగురు
- ఇది ఓటు రాజకీయమే: ప్రతిపక్షాలు
- హాజరైన ఎన్డీఏ సీఎంలు, కేంద్ర మంత్రులు, మిత్రపక్షాల నేతలు
- మోడీ ఆస్తులు రూ.3 కోట్లు

వారణాసి : సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వారణాసిలో నామినేషన్ దాఖలు చేశారు. వివరాలు 2లో




# స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

- జూన్ 4 వరకు పరిసరాల్లో 144 సెక్షన్
ప్రభాకర్‌రావు కోసం రెడ్ కార్నర్ నోటీస్‌పై త్వరలోనే చర్యలు
: 'నవతెలంగాణ'తో రాష్ట్ర డీజీపీ డాక్టర్ రవి గుప్తా

-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు, ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన పోలింగ్‌కు సంబంధిం చిన ఈవీఎంల భద్రత కోసం ఏర్పాటైన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని రాష్ట్ర డీజీపీ డాక్టర్ రవి గుప్తా తెలిపారు. మంగళవారం ఆయన 'నవతెలంగాణ'తో మూడంచెల భద్రతా వ్యవస్థతో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాలనూ ఏర్పాటు చేసి పటిష్టమైన నిఘాను పెట్టామని తెలిపారు. వివరాలు 2లో

# రైతు సంక్షేమ కార్పొరేషన్

ఏర్పాటు చేసి రుణం తీసుకుంటాం.. దాని ద్వారానే రైతు రుణమాఫీ
సన్న వడ్లు పండిస్తేనే రూ.500 బోనస్
రైతుల పంట ఉత్పత్తులు సేకరించి
రేషన్ షాపుల ద్వారా పేదలకు సరఫరా
వచ్చే పదేళ్లూ రాష్ట్ర పాలనలోనే ఉంటా
ఫోన్ ట్యాపింగ్‌పై అసెంబ్లీలోనే చెబుతాం
ఏపీలో ఎవరు ముఖ్యమంత్రి అయినా
సత్సంబంధాలు పెట్టుకుంటాం
సమస్యలు శాశ్వతంగా పరిష్కరించుకుంటాం
కేంద్రపాలిత ప్రాంతం విఫల ప్రయోగం
మండలాలు, రెవెన్యూ డివిజన్ల
హేతుబద్ధీకరణ చేశాకే జిల్లాలపై ఆలోచన
రాష్ట్రంలో 13 పార్లమెంటు స్థానాల్లో గెలుస్తాం
ఆరు సీట్లలో బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోతుంది
మెదక్‌లో మాత్రమే ఆ పార్టీ పోటీ ఇస్తుంది
కంటోన్మెంట్‌లో 20 వేల మెజారిటీ వస్తుంది
మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

మండలాలు, రెవెన్యూ డివిజన్ల హేతుబద్ధీకరణ చేయకుండా జిల్లాలను ఏర్పాటు చేసినా ఉపయోగం ఉండదు. ముందుగా మండలాలు, రెవెన్యూ డివిజన్ల రేషనలైజేషన్ చేపడతాం.

కేసీఆర్ ఇష్టానుసారంగా జిల్లాలు ఏర్పాటు చేశారు. కోటి జనాభా ఉన్న హైదరాబాద్‌ను ఒక జిల్లా చేసి.. ఒకే నియోజకవర్గం ఉన్న వనపర్తినీ జిల్లా చేశారు.

**హైదరాబాద్, మే 14 :**

రాష్ట్రంలో రైతు సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కార్పొరేషన్ ద్వారా ఆదాయం చూపించి రుణం తీసుకుంటామని, దాని ద్వారానే రైతుల రుణమాఫీ అమలు చేస్తామని ప్రకటించారు. మంగళవారం తన నివాసంలో మీడియాతో ముఖ్యమంత్రి చిట్‌చాట్‌గా మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలు రాష్ట్రంలో ముగిసినందున ఇక పరిపాలనపైనే వందశాతం దృష్టి పెడతామని, బుధవారం నుంచి సచివాలయానికి వెళతానని చెప్పారు. ముందుగా తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంపై, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంపై ఫోకస్ చేస్తామన్నారు. వీటితోపాటు రైతు రుణమాఫీ అంశం, విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠ్యపుస్తకాలు, పాఠశాలల్లో సంస్కరణలు, హాస్టళ్లకు సన్నబియ్యం సరఫరా వంటి వాటిపైనా దృష్టి సారిస్తామన్నారు. పాలనలో భాగంగా ఆకస్మిక తనిఖీలు, పర్యటనలు కూడా ఉంటాయని చెప్పారు. రుణమాఫీకి సంబంధించి త్వరలోనే ఎస్ఎల్‌బీసీ సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతులకు ఎంత మేరకు రుణాలు ఉన్నాయన్నది అంచనా వేస్తామన్నారు. రైతుల రుణాలను బ్యాంకుల నుంచి ప్రభుత్వం బదలాయించుకునేందుకు ఆర్‌బీఐ అంగీకరించబోదన్న మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి లోబడి రుణం తీసుకుంటే ఆర్‌బీఐ ఎందుకు అంగీకరించదని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధరణి తదితరాలన్నింటిపైనా శాసనసభలో చర్చిస్తామని, సభలో చర్చకు పెట్టకుండా ఏదీ చేయబోమని స్పష్టం చేశారు. అఖిలపక్షాలు, స్టేక్ హోల్డర్లతోనూ చర్చిస్తామన్నారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు.. కేంద్ర బడ్జెట్ సమావేశాల తర్వాతే ఉంటాయని, కేంద్రం నుంచి వచ్చే నిధుల వెసులుబాటును చూసుకునే రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని వెల్లడించారు. అందుకే రైతు రుణమాఫీకి ఆగస్టు 15 గడువు పెట్టుకున్నట్లు చెప్పారు.

రేషన్ షాపుల ద్వారా పంటల పంపిణీ..

రైతులు పండించే వరి, ఇతర పంటలను పౌరసరఫరాల సంస్థ ద్వారా గిట్టుబాటు ధర ఇచ్చి సేకరిస్తామని, వాటిని ఉత్పత్తుల కింద మార్చి రేషన్ షాపుల ద్వారా పేదలకు పంపిణీ చేస్తామని సీఎం తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. రేషన్ షాపుల ద్వారా బియ్యంతోపాటు తొమ్మిది రకాల వస్తువులను సరఫరా చేసిందని గుర్తు చేశారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ.. రైతులు ఆ వడ్లు పండించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలుకు మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇచ్చి సేకరిస్తామని చెబుతామన్నారు. అప్పుడు రైతులు కూడా సన్న వడ్లు పండించేందుకు ముందుకొస్తారని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని సీఎం రేవంత్ అన్నారు. వీటితోపాటు అన్ని కార్యక్రమాలకు సంబంధించి గ్రామసభల్లో తీసుకున్న దరఖాస్తులను కంప్యూటరైజ్ చేసినట్లు చెప్పారు. రిటైర్ అయి కూడా వివిధ శాఖల్లో కొనసాగుతున్న అధికారులు వెయ్యి మందికి పైగా ఉన్నారని వెల్లడించారు. మంత్రివర్గ సమావేశం నిర్వహించి వారి విషయంలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కర్ణాటకలో కరువు పరిస్థితులున్నా.. వారిని ఒప్పించి రాష్ట్రంలో తాగునీటి అవసరాల కోసం రెండున్నర టీఎంసీల కృష్ణా నీటిని ఆ రాష్ట్రం నుంచి తెచ్చామని గుర్తు చేశారు. 59 జీవోను అబయన్స్‌లో పెట్టామని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సమీక్షిస్తామని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సంబంధిత అంశాలను అసెంబ్లీకే చెబుతామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే వర్సిటీలకు కొత్త వీసీలను నియమిస్తామని చెప్పారు. కరెంటు విషయంలో హరీశ్‌రావు ఒక మెకానిజం ఏర్పాటు చేసి.. ఎన్నికల్లో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని చూశారని ఆరోపించారు. ఇందుకు సంబంధించి కొన్ని కేసులను గుర్తించి నమోదు చేశామన్నారు.

## పదేళ్లు రాష్ట్రంలోనే..

రానున్న పదేళ్లూ తాను తెలంగాణ రాజకీయాల్లోనే ఉంటానని సీఎం రేవంత్ అన్నారు. రానున్న వందేళ్ల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసి ప్రజలకు అందించడం తన బాధ్యత అని పేర్కొన్నారు. ఏపీలో ఎవరు ముఖ్యమంత్రి అయినా వారితో సత్సంబంధాలు పెట్టుకుంటామని, రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు. ఇక మూసీ నదిని రాష్ట్రానికి ఆదాయాన్నందించే వనరుగా మారుస్తామని, కన్సల్టెన్సీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా తాను మేధావిని కాకపోవడం వల్లనే కన్సల్టెన్సీ నివేదికలపై ఆధారపడుతున్నానని రేవంత్ ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల మెట్రోను అమ్ముకునే పరిస్థితి వస్తుందన్న యాజమాన్యం వ్యాఖ్యలపై సీఎం స్పందిస్తూ, "వాళ్ల ఆస్తిని వాళ్లు అమ్ముకుంటానంటే ఎవరు వద్దన్నారు?" అని ప్రశ్నించారు. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారని ఎవరైనా అంటే అంత తెలివిలేనివాడు ఇంకొకడు ఉండడన్నారు. యూటీ అనేది స్టాప్ గ్యాప్ మాత్రమేనని, అది విఫల ప్రయోగం అని కూడా అన్నారు. నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు.

## ఆరేడు సీట్లలో బీఆర్ఎసకు డిపాజిట్ రాదు..

రాష్ట్రంలోని 17 లోక్‌సభ సీట్లకుగాను ఆరేడు సీట్లలో బీఆర్ఎసకు డిపాజిట్ కూడా రాదని సీఎం రేవంత్ అన్నారు. మెదక్‌లో మాత్రమే ఆ పార్టీ గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉందన్నారు. కాంగ్రెసకు 13 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీని తమకు ప్రత్యర్థిగా బీఆర్ఎస్ బలవంతంగా సృష్టించిందని ఆరోపించారు. దేశంలో, రాష్ట్రంలోనూ మోదీ వేవ్ లేదని, బీఆర్ఎస్ ఆ పార్టీ యంత్రాంగం మొత్తాన్ని బీజేపీకి అప్పగించిందని అన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవని, ఆత్మహత్యలే ఉంటాయని వ్యాఖ్యానించారు. దేశ వ్యాప్తంగా ఎన్డీయేకు పది శాతం అటు ఇటుగా 220 సీట్లు వస్తాయని తెలిపారు. కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో తమ అభ్యర్థి 20 వేల మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అక్కడ మాత్రం బీఆర్ఎస్ పోటీ ఇస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థికస్థితిపై శ్వేతపత్రాన్ని ప్రకటించడాన్ని కేసీఆర్ తప్పుబట్టడంపై స్పందిస్తూ ఆయన చేసిన పాపాలన్నింటినీ మూసిపెట్టాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. రైతుబంధు కూడా పూర్తి చేయలేమంటూ మాట్లాడారని, చేశాక అది వాళ్ల గొప్పదనమంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెండోసారి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అది కూడా వాళ్ల గొప్పతనమే అని చెప్పుకోవచ్చన్నారు.

# అన్నదాతకు అకాల వర్షాల దెబ్బ!

వరి కోతల సమయంలోవానలు, వడగండ్ల పీడ
'తడిసి' మోపెడవుతున్న ఖర్చులు
ధాన్యాన్ని కాపాడుకోవటానికి రైతుల తంటాలు

**హైదరాబాద్, మే 14 ):**

అకాల వర్షాలు, వడగండ్లు అన్నదాతను అదనుచూసి దెబ్బతీస్తున్నాయి. పంట చేతికి వచ్చే సమయంలో రైతులకు తీరని నష్టం కలిగిస్తున్నాయి. రాష్ట్రంలో అకాల వర్షాలు మార్చిలో మొదలయ్యాయి. ఏప్రిల్‌లోనూ వెంటాడాయి. ఇప్పుడూ పలు జిల్లాల్లో కురుస్తున్నాయి. మార్చిలో నాలుగు రోజుల పాటు కురిసిన అకాల వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు లెక్క తేలింది. దీనికి నష్టపరిహారాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. జరిగిన పంట నష్టాన్ని కూడా అంచనా వేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం చాలావరకు కల్లాల్లో, కొనుగోలు కేంద్రాల్లో ఉంది. అక్కడ ఎలాంటి షెడ్లు, తాటిపత్రులు (టార్పాలిన్లు) లేవు. కొందరు రైతులకు మాత్రమే పరదాలు (ఎరువుల బస్తాలతో కుట్టించినవి) అందుబాటులో ఉన్నాయి. ఎక్కువ మంది రైతులు పొలాల దగ్గర, ఊరి బయట రోడ్లపై, పాఠశాల ప్రాంగణాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరుబయట ధాన్యం ఆరబోస్తున్నారు. అకాల వర్షాలకు ఆ ధాన్యం తడిసిపోతోంది. కోతలు పూర్తయిన తర్వాత తడిసిన ధాన్యాన్ని పంట నష్టం కింద పరిగణనలోకి తీసుకోకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. తడిసిన వరి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని సీఎం రేవంత్ ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ప్రభుత్వం కొనుగోలు చేసినప్పటికీ తేమ శాతాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నారు. ప్రైవేటు ట్రేడర్లు, రైస్‌మిల్లర్లు అయితే మరీ ధర తగ్గించి ధాన్యం కొంటున్నారు.

## పెరుగుతున్న ఖర్చులు

సాధారణంగా వరి కోతలకు హార్వెస్టర్లను వినియోగిస్తున్నారు. ఈ భారీ యంత్రం నేల తడిగా ఉంటే నడవదు. అకాల వర్షాల వల్ల రైతులు చైన్ మిషన్‌తో వరి కోయించాల్సి వస్తోంది. ఇది నేల కాస్త తడిగా ఉన్నా పనిచేస్తుంది. ఇది వాడితే గంటకు రూ.1,500 చొప్పున అద్దె ఎక్కువ చెల్లించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. పైగా వర్షాలకు వరి చేలు తడిస్తే మూడు, నాలుగు రోజులు కోతలు వాయిదా పడుతున్నాయి. దీంతో ధాన్యం గింజలు నాణ్యత కోల్పోతున్నాయి. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి మూడు, నాలుగు



రోజులు వేచి చూడాల్సి వస్తోంది. కూలీల ఖర్చులు కూడా రైతులకు భారంగా మారుతున్నాయి.

## సబ్సిడీపై తాటిపత్రులు ఇవ్వాలి

గత ప్రభుత్వం సబ్సిడీ తాటిపత్రుల పంపిణీ నిలిపివేసింది. తెలంగాణ ఆగ్రోస్, మార్క్‌ఫెడ్, వ్యవసాయశాఖ ద్వారా తాటిపత్రులు పంపిణీ చేసే విధానం గతంలో ఉండేది. ఇవి మండల వ్యవసాయాధికారి వద్ద అందుబాటులో ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. తాటిపత్రులు అందుబాటులో ఉంటే నష్ట నివారణ చర్యలు చేపట్టవచ్చని, ధాన్యపు రాశులను రక్షించుకోవచ్చని రైతులు అంటున్నారు. ప్రభుత్వం సబ్సిడీ తాటిపత్రుల పంపిణీ చేయాలని కోరుతున్నారు.

## కలెక్టరేట్ వద్ద మొలకెత్తిన ధాన్యం పారబోసి నిరసన

భువనగిరి అర్బన్: ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ఆకుతోట బావితండా రైతులు డిమాండ్ చేశారు. మొలకెత్తిన ధాన్యాన్ని మంగళవారం కలెక్టరేట్ ఎదుట పారబోసి నిరసన తెలిపారు. ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల శాఖ అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ

తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కలిసిపోయాయి
బీజేపీని గెలిపించడానికి శ్రమించిన రేవంత్
ఆరేడు చోట్ల కాంగ్రెస్ తరఫున డమ్మీ అభ్యర్థులు
కేసీఆర్ బస్సుయాత్రతో రాజకీయాల్లో మలుపు
దేశంలో రెండు కూటములకూ మెజారిటీ రాదు
ప్రాంతీయ పార్టీలదే నిర్ణయాత్మక పాత్ర: కేటీఆర్

**సిరిసిల్ల/హైదరాబాద్, మే 14:**

తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కలిసిపోయాయని, ఆ రెండు పార్టీల వ్యవహారం ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్లుగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో ఆరేడు పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ బలహీనమైన, డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన జీవన్‌రెడ్డి కరీంనగర్‌లో పోటీ చేయాలనుకుంటే.. ఆయనను బలవంతంగా నిజామాబాద్‌లో పోటీ చేయించారని తెలిపారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా ప్రజలకు తెలియదని ఎద్దేవా చేశారు. ఇక సికింద్రాబాద్ అభ్యర్థి చివరి పది రోజుల్లో ప్రచారం కూడా చేయలేదని, మల్కాజిగిరి అభ్యర్థి ఆ ప్రాంతానికి సుపరిచితులు కాదని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ తరఫున డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీని గెలిపించడానికి కిషన్‌రెడ్డి కంటే ఎక్కువ కష్టపడ్డారని అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కేటీఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటముల్లో దేనికీ స్పష్టమైన మెజారిటీ వచ్చే పరిస్థితుల్లేవని, ప్రాంతీయ పార్టీలదే హవా అని పేర్కొన్నారు. ఏ కూటమిలోనూ లేని బీఆర్ఎస్, వైసీపీ, బిజూ జనతాదళ్ వంటి ప్రాంతీయ శక్తులు నిర్ణయాత్మక పాత్ర పోషించబోతున్నాయని చెప్పారు.

రాష్ట్రంలో 17 సీట్లలోనూ బీఆర్ఎస్ గట్టీ పోటీ ఇచ్చిందని, రెండు నెలల కాలంలోనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గులాబీ సైనికులు ముచ్చెమటలు పట్టించారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ చేపట్టిన బస్సుయాత్ర రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిందని, రెండు జాతీయ




పార్టీల నాయకులు తెలంగాణ చుట్టూ గింగిరాలు కొట్టక తప్పని పరిస్థితిని కల్పించిందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధించబోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కడంతో ఆ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రవ్యతిరేకత కనిపించిందన్నారు. ఐదు నెలలుగా ప్రభుత్వాన్ని కాంగ్రెస్.. టైంపాసగా నడిపిందని ఆరోపించారు. ఇక బీజేపీ తరఫున గత ఎన్నికల్లో నలుగురిని ఎంపీలుగా గెలిపించినా.. వారితో ఒరిగిందేమీ లేదనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. కాగా, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులతో కేటీఆర్ బుధవారం తెలంగాణ భవన్‌లో భేటీ కానున్నారు.

# స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

- జూన్ 4 వరకు పరిసరాల్లో 144 సెక్షన్

ప్రభాకర్‌రావు కోసం రెడ్ కార్నర్ నోటీస్‌పై త్వరలోనే చర్యలు :
'నవతెలంగాణ'తో రాష్ట్ర డీజీపీ డాక్టర్ రవి గుప్తా

-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు, ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన పోలింగ్‌కు సంబంధిం చిన ఈవీఎంల భద్రత కోసం ఏర్పాటైన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని రాష్ట్ర డీజీపీ డాక్టర్ రవి గుప్తా తెలిపారు. మంగళవారం ఆయన 'నవతెలంగాణ'తో మూడంచెల భద్రతా వ్యవస్థతో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాలనూ ఏర్పాటు చేసి పటిష్టమైన నిఘాను పెట్టామని తెలిపారు. ముఖ్యంగా, స్ట్రాంగ్ రూమ్ వద్ద సీఆర్పీఎఫ్ బలగాలు ఈవీఎంలను పరిరక్షిస్తాయనీ, వాటి తర్వాత రాష్ట్ర టీఎస్ఎస్పీ బలగాలు పహారా కాస్తాయనీ, వాటి తర్వాతి వరుసలో సివిల్ పోలీసులు కాపు కాస్తారని.. ఈ విధంగా మూడంచెలుగా భద్రతను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. వీటితో పాటు స్ట్రాంగ్ రూమ్ నుంచి ఒక కిలో మీటరు దూరం వరకు సాయుధ పోలీసులతో గస్తీ ఉంటుందని అన్నారు. ఈ వ్యవస్థ జూన్ 4న ఓట్ల లెక్కింపు పూర్తయ్యి ఫలితాలు ప్రకటించే వరకూ కొనసాగుతుందని ఆయన తెలిపారు. మొత్తమ్మీద రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందనీ, అందుకు పోలీసులు ఎంతగానో శ్రమించారని ఆయన ప్రశంసించారు. ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన కేంద్ర బలగాల్లో కొన్నింటిని మాత్రం రాష్ట్రంలో ఉంచుకొని మిగతావాటిని పంపించేశామని డీజీపీ తెలిపారు.

ఫోన్‌ట్యాపింగ్ కేసులో దర్యాప్తు సమగ్రంగా సాగుతున్నదని ఆయన తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొనబడిన ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు కోసం రెడ్ కార్నర్ నోటీసును జారీ చేసినట్టు తెలిపారు. ఇంటర్‌పోల్‌కు నోడల్ ఏజెన్సీ అయిన రాష్ట్ర సీఐడీ ద్వారా సీబీఐకి ఈ నోటీసును పంపించామని ,దాని ఆధారంగా సీబీఐ ఇంటర్‌పోల్‌తో సంప్రదించి నోటీసు ప్రక్రియ సక్రమంగా అమలు జరిగేలా పర్యవేక్షిస్తుందని డీజీపీ వివరించారు. ప్రభాకర్‌రావు ఆచూకీ కోసం మొదలు పెట్టిన రెడ్‌కార్నర్ నోటీసు ప్రక్రియ పూర్తి కావటానికి కొంత సమయం పడుతుందనీ, దానిపై రాష్ట్ర సీఐడీ అధికారులు ఎప్పటికప్పుడు వాకబు చేస్తారని రవిగుప్తా చెప్పారు.

# రాష్ట్రంలో 65.67 శాతం పోలింగ్

- భువనగిరిలో అత్యధికంగా 76.78 శాతం
- హైదరాబాద్‌లో అత్యల్పంగా 48.48 శాతం
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ వెల్లడి

– హైదరాబాద్

లోక్‌సభ 2024 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 65.67 శాతం పోలింగ్ నమోదైందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధికంగా భువనగిరిలో 76.78 శాతం నమోదు కాగా, అత్యల్పంగా హైదరాబాద్‌లో 48.48 శాతం ఓటింగ్ జరిగిందని పేర్కొన్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నల్లగొండ, మహబూబ్‌బాద్, ఖమ్మం తదితర పది జిల్లాల్లో 70 శాతానికిపైగా పోలింగ్ నమోదైందని వెల్లడించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజక వర్గాల్లో ఎప్పటిలాగే 50 శాతం లోపు పోలింగ్ జరిగిందని తెలిపారు. మొత్తం 3,32,16,348 మంది ఓటర్లకు గాను 2,20,24,806 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వికాస్‌రాజ్ తెలిపారు. ఇందులో ఓటర్ ఫెసిలిటీ సెంటర్లు, పోస్టల్ బ్యాలెట్, హౌం ఓటింగ్ ద్వారా 2,10,771 మంది ఓటేశారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే గతేడాది కన్నా 2.90 శాతం పోలింగ్ పెరిగిందని వివరించారు. అసెంబ్లీ సెంగ్మెట్ల వారీగా చూస్తే అత్యధికంగా నర్సాపూర్‌లో 84.25 శాతం, అత్యల్పంగా మలక్‌పేటలో 42.76 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. ఓట్ల పరంగా చూస్తే మేడ్చల్ శాసన సభ నియోజకవర్గంలో అత్యధికంగా 3,85,149 ఓట్లు నమోదు కాగా, అత్యల్పంగా భద్రాచలంలో1,05,383 ఓట్లు పోలయ్యాయని పేర్కొన్నారు. ఈవీఎంలను మూడంచెల భద్రత, నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచామని తెలిపారు. జూన్ 4న కౌంటింగ్ కోసం ఒక్కో నియోజకవర్గానికి రెండు చొప్పున రాష్ట్రంలో 34 కౌంటింగ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వెల్లడించారు.

# వారణాసిలో మోడీ నామినేషన్



- ప్రతిపాదకులు ఆ నలుగురు
- ఇది ఓటు రాజకీయమే: ప్రతిపక్షాలు
- హాజరైన ఎన్డీఏ సీఎంలు, కేంద్ర మంత్రులు, మిత్రపక్షాల నేతలు
- మోడీ ఆస్తులు రూ.3 కోట్లు

వారణాసి : సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వారణాసిలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాగస్వామ్య పక్షాల నేతలు పాల్గొన్నారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో కూడా మోడీ వారణాసి నుండే పోటీ చేసి విజయం సాధించారు. మోడీ నామినేషన్‌పై ప్రతిపాదకులుగా సమాజంలో విభిన్న వర్గాలకు చెందిన నలుగురు సంతకాలు చేయడం విశేషం.

బ్రాహ్మణ సమాజానికి చెందిన పండిట్ జ్ఞానేశ్వర్ శాస్త్రి, ఆర్ఎస్ఎస్ కార్యకర్త బైజ్‌నాథ్ పటేల్, ఓబీసీకి చెందిన లాల్‌చంద్ కుష్వాహా, దళిత సమాజానికి చెందిన సంజరు సోంకర్ ప్రధాని నామినేషన్ పత్రంపై ప్రతిపాదకులుగా సంతకాలు చేశారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్టకు జ్ఞానేశ్వర్ శాస్త్రి ముహూర్తం నిర్ణయించారు. ఆయన జ్యోతిష్య పండితుడు. ఆర్ఎస్ఎస్ కార్యకర్త అయిన బైజ్‌నాథ్ పటేల్ ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన వారు. లాల్‌చంద్ కుష్వాహా కూడా ఓబీసీయే. బీజేపీకి మద్దతుగా ఉన్న ఓబీసీల నుండి ఇద్దరు ప్రతిపాదకులను మోడీ ఎంచుకోవడం గమనార్హం. సంజరు సోంకర్ దళిత సమాజానికి చెందిన వ్యక్తి. సమాజంలోని అన్ని వర్గాలనూ తాను అక్కున చేర్చుకున్నానని చెప్పుకునేందుకు మోడీ ఆయనతో నామినేషన్ పత్రంపై సంతకం చేయించారు.ఇది ఓటు రాజకీయమేనని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

మోడీ నామినేషన్ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, బీహార్ సీఎం నితీష్ కుమార్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ శారు, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, అసోం సీఎం హేమంత్ బిశ్వ శర్మ, హర్యానా సీఎం నాయబ్ సింగ్ సైనీ, గోవా సీఎం ప్రమోద్ సావత్, సిక్కిం సీఎం ప్రేమ్ సింగ్ తమాంగ్, త్రిపుర సీఎం మాణిక్ సాహా, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సహా పలువురు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలు కూడా మోడీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మోడీ ఆస్తులు రూ.3 కోట్లు

న్యూఢిల్లీ : వారణాసి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రధానమంత్రి మోడీ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. నామినేషన్ సందర్భంగా దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం మోడీ ఆస్థుల విలువ రూ.3,02,06,889. ఇందులో ఫిక్స్‌డ్ డిపాజిట్లే ఎక్కువగా ఉన్నాయి. ఎస్‌బీఐలో మొత్తం రూ.2.85 కోట్లు మోడీ ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. 45 గ్రాముల బరువైన నాలుగు బంగారు ఉంగరాలు ఉన్నాయి. వీటి విలువ రూ. 2.67 లక్షలుగా తెలిపారు. రూ.52,920 చేతిలో ఉన్న నగదుగా తెలిపారు.

## అదరగొట్టిన ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థినీలు

టౌన్ టాపర్స్ గా నిలిచిన నీల సిరి వర్ష విద్యార్థిని.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:



పదో తరగతి సీబీఎస్సీ సిలబస్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థినిలు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ఉపాధ్యాయులు మీడియాకు తెలిపారు.సిబిఎస్ సిలబస్ పదో తరగతి ఫలితాలు సోమవారం రోజున విడుదల చేసిన ఫలితాల్లో ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థినిలు తమ ప్రతిభ కనబరిచారని వారు పేర్కొన్నారు. నీల సిరి వర్ష సిబిఎస్ సిలబస్ ఫలితాలలో 500 మార్కులకు గాను 479 మార్కులు సాధించి షాద్ నగర్ టౌన్ టాపర్ గా నిలిచిందని స్కూల్ ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## కార్యకర్తల కు అండగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ: బొంపల్లి గ్రామము కు చెందిన ముద్దం శ్రీనివాస్ మరియు గాజుల జబీల్ కొడుకు చోటు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి వారి అవసరాల నిమిత్తం వైద్య ఖర్చులకు ఒక్కొక్కరికి 10,000 రూ చొప్పున మొత్తము 20.000 రూ ఇవ్వడం జరిగింది.వారికి కార్యకర్తలు మీరు ధర్యంగా ఉండాలి అని, మీకు ఎప్పుడు ఎలాంటి సహాయము చేయడానికి మేము ముందు ఉంటామని, మా కార్యకర్తలు అందరం కలిసి ఎవరికి ఏమైనా అందుబాటులో ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మాజీ సర్పంచ్ సురేష్, అంతిరెడ్డి,చంద్రశేఖర్,రాము,మల్లారెడ్డి,కలిమ్,బాలాజు, భాస్కర్,రమేష్,బషీర్,ప్రభాకర్, హన్మయ్య,హైమద్,మహేష్,యాదయ్య,కె నర్సింలు,వెంకటయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించిన కాంగ్రెస్ నేత గంగాపురం రాజేందర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎం బాక్సను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కాంగ్రెస్ నేత గంగాపురం రాజేందర్ మంగళవారం పరిశీలించారు.అధికారులు కలిసి వివరాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫీ,చంద్రమౌళి,మల్లికార్జున్,బాబు, తదితరులు ఉన్నారు.

## చిన్నారుడీని ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా /

నాగార్జున సాగర్ నియోజక వర్గం/ తుమ్మడం నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.డి.జె.యస్ పంక్షన్ హాల్ తుమ్మడం నందు.బోయ గూడెం గ్రామ వాస్తవ్యులుకర్నాటి కోటిరెడ్డి కుమారుడు..ధన్విక్ రెడ్డి చిన్నారుడి జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారుడిని ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సికోటిరెడ్డి ఎమ్మెల్సీతో పాటు.బోయగూడెం గ్రామ తాజా మాజీ సర్పంచ్ నేమలి కృష్ణారెడ్డి,నెమలి మల్లారెడ్డి,కట్ట ప్రభాకర్ రెడ్డి,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

నిన్న జరిగిన ఎన్నికల్లో ఉద్యమకారుల ఫోరం కాంగ్రెస్ పార్టీకి మద్దతు

మరి ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటారా

ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్

భువనగిరి మే 14 ప్రజా గొంతుక ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రభుత్వం ఏర్పాటు లో కీలకపాత్ర పోషించి నిన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు పలికి అహర్నిశలు ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల కోసం పనిచేశారని మరి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించినందున్నే ఆ పార్టీని బొంద పెట్టామని మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని

# మోడీ మ్యానియానే బిజెపిని గెలిపిస్తుంది





రాష్ట్రంలో పన్నెండు పార్లమెంటు స్థానాలు బిజేపివే

షాద్ నగర్లో బిజెపికి భారీ మెజారిటీ వస్తుంది.

మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా,అసత్య ఆరోపణలు చేసింది ముఖ్యమంత్రి.

కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మలేదు

అందరి కృషితో గెలవబోతున్నాం.

పార్టీలకు అతీతంగా ఓట్లు సాధించాం

అరుణమ్మను ఆదరించినందుకు కృతజ్ఞతలు.

గెలుపు పై ధీమా వ్యక్తం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి,బాబయ్య ముదిరాజ్.

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**

దేశం కోసం ధర్మం కోసం ప్రతి ఒక్కరూ అన్ని వర్గాలు ముందుకు వచ్చి బిజెపికి మద్దతుగా నిలిచారని,మరోసారి దేశంలో మోడీ మ్యానియానే బిజెపిని గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,షాద్ నగర్ సీనియర్ నేతలు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య,కమ్మరి భూపాల చారి తదితరులు.మంగళవారం ఏబి కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ...రాష్ట్రంలో పన్నెండు పార్లమెంటు స్థానాలు బిజేపివే అని అన్నారు.షాద్ నగర్లో బిజెపికి భారీ మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అటు దేశంలో గానీ ఇటు తెలంగాణలో గానీ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మలేదని తెలిపారు.అందరి కృషితో బిజెపి మరోసారి ముచ్చటగా మూడోసారి రాబోతుందని అన్నారు.పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్,కాంగ్రెస్ కార్యకర్తలు,మద్దతుదారులు,అభిమానులు కూడా చాలామంది మోడీ నాయకత్వాన్ని బలపరిచారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ముఖ్యంగా రాష్ట్రంలో కొన్ని సర్వేల ప్రకారం 12 పార్లమెంటు స్థానాలు భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోబోతుందని అన్నారు.ఎన్నికల సందర్భంగా కర్షకులు కార్మికులు రైతులు మహిళలు విద్యార్థులు యువత అన్ని వర్గాలు మోడీ నాయకత్వాన్ని బలపరిచారని అన్నారు.మూడు అంచెల్లో పకడ్బందీగా ప్రచారం నిర్వహించిన బిజెపి ఎన్నికల్లో సక్సెస్ దిశగా ఓట్లు రాబట్టిందని అన్నారు.ముఖ్యంగా ఆ శ్రీరాముడి చల్లని ఆశీస్సులతోనే డీకే అరుణ గెలుపు ఖాయం అయిందని,దాదాపు లక్ష మెజార్టీతో గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.400 ఎంపి సీట్ల పిలుపుతో భారత ప్రధాని మోడీ మరోసారి ప్రధానమంత్రి కాబోతున్నారని సంతోషం వ్యక్తం చేశారు..మహబూబ్ నగర్ పార్లమెంటులో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలు ఏకతాటిపైకి వచ్చి బిజెపి అభ్యర్థి డీకే అరుణకు భారీగా ఓట్లు వేయడం ఎంతో శుభ పరిణామమని, ఎన్నికల్లో డీకే అరుణ కచ్చితంగా గెలిచి తీరుతారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు.నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎక్కడ చూసినా మోడీ చరిష్మా, డీకే అరుణ ప్రభావం స్పష్టంగా కనిపించిందని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికలను పోల్చితే 100 రెట్లు బిజెపి ఓట్ల శాతం పెరగడం కార్యకర్తలను సంతోషాన్ని గురిచేస్తుందని అన్నారు.ఇది సమిష్టి కృషి అని,కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారని అన్నారు.బీఆర్ఎస్ పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయిందన్నారు.స్వచ్ఛందంగా బిజెపిని ప్రజలు ఆదరించారని అన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఓటుకు నోటు పంచిందని మద్యం ఏరులై పారిందని అయినా ప్రజలు ఎక్కడ వారి మనస్సు చెదరకుండా బిజెపికి ఓట్లు వేశారంటే మోడీ,డీకే అరుణ చరిష్మా ఎంతో గొప్పదని అన్నారు.దక్షిణ తెలంగాణలో మహబూబ్ నగర్,చేవెళ్లకు సాటిలేదని అన్నారు.బిజెపి గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారు అంటూ ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా,అసత్య ఆరోపణలు చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు.దేశాన్ని ఏకతాటిపై నడిపే ఏకైక శక్తి ప్రధాని మోడీ అన్న విషయం మరోసారి రుజువు కాబోతుందని అన్నారు.అదేవిధంగా అసెంబ్లీలో కష్టపడ్డ పార్టీ శ్రేణులకు మీడియాకు ఇతర వర్గాలకు ధన్యవాదాలు అంటూ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్ తెలిపారు.ఈ మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి, కక్కునూరి వెంకటేష్ గుప్తా, వంశీ, అడ్వకేట్ మనోహర్ రెడ్డి, భూషణ్, పద్మ కృష్ణయ్య, సిహెచ్ చెన్నయ్య, డాక్టర్ జడల వెంకటేష్, శ్రీశైలం, కురుమయ్య, రిషికేష్, మాజీ జెడ్పిటిసి మచ్చ సుధాకర్ రావు, గూడెం స్వామి, కురుమయ్య, రఘు రామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విచక్షణ రహితంగా శునకం దాడి...బాధతాళలేక పసిబాలుడు మృతి.



రక్తపు మడుగులో బాలుడు.కన్నపేగు తట్టుకోలేక కుక్కను చంపిన కుటుంబ సభ్యులు.

వికారాబాద్ జిల్లా తాండూరులో 5 నెలల శిశువుపై ఓ పెంపుడు కుక్క దాడి



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

ఎన్నో సంవత్సరాలనుండి ఎన్నో దేవుళ్ళు చుట్టూ తిరిగి పూజలు చేస్తే లేకలేక పుట్టిన ఒక్కగానొక్క గారాల పసి బాలుడికి ఏమైనా అయితే ఎలా ఉంటుంది,మనసున్న మనుషలే కాదు, మనిషిన్న వాళ్ళు ఎవరైనా చలించాల్సిందే,స్పందించాల్సిందే... పూర్తి వివరాల్లోకి వెళితే..మహబూబ్ జిల్లాకు చెందిన దత్తు,లావణ్య దంపతులు తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ పంచాయతి పరిధి బసవేశ్వర నగర్ ఓ షాపింగ్ మాల్ యూనిట్లో పనిచేస్తున్నారు.నాలుగు సంవత్సరాల క్రితం వీరికి వివాహము జరిగింది.గత 5 నెలల క్రితం బాలుడు(సాయి నాథ్) జన్మించాడు.ఉదయం దత్తు యూనిట్లో పనిచేస్తుండగా,భార్య వస్తువులు కొనేందుకు ఇంటి బయటకు వచ్చింది.ఇంతలో పాషింగ్ యూనిట్ యజమానికి చెందిన పెంపుడు కుక్క ఇంట్లోకి వెళ్లి బాలుడుపై దాడి చేసి,ఇష్టంవచ్చినట్లుగా కరవడంతో చిన్నారి బాలుడు తట్టుకోలేక మరణించింది.అప్పటికే కేకలు విన్న కుటుంభీకులు వచ్చి చూసే సరికి బాలుడు మృతి చెందాడు.బాలుడి మృతికి కారణమైన కుక్కను బాధతో కుటుంభ సభ్యులు దాడి చేసి చంపేశారు.ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.విషయం తెలుసుకున్న కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

నిన్న జరిగిన ఎన్నికల్లో ఉద్యమకారుల ఫోరం కాంగ్రెస్ పార్టీకి మద్దతు

మరి ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటారా

ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్

భువనగిరి మే 14 ప్రజా గొంతుక ప్రతినిధి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రభుత్వం ఏర్పాటు లో కీలకపాత్ర పోషించి నిన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు పలికి అహర్నిశలు ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల కోసం పనిచేశారని మరి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించినందున్నే ఆ పార్టీని బొంద పెట్టామని మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు నిన్న మొన్నటి వరకు ఎన్నికల బిజీలో ఉన్న ఉద్యమకారులు ఎన్నికలు ముగిసాయి కనుక వెంటనే ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి వారికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు.

## శ్రీనివాస్ కు ఆర్థిక సహాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించడం జరిగింది, ఇట్టి విషయం తెలుసుకున్న వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుమారుడు శ్రీనివాస్ కు ఆర్థిక సాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ వారితో పాటు ఈ కార్యక్రమంలో లింగయ్య లక్ష్మణ్ అనంతయ్య మహేష్ బాబు సతీష్ వెంకటయ్య పాపయ్య రాములువారి కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# పెద్దపల్లి బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో కార్యకర్తలు సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గొమసె శ్రీనివాస్ గెలుస్తున్నారని దుగ్యాల ప్రదీప్ కుమార్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారు.

పెద్దపెల్లి బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తి అయిన సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమీక్ష సమావేశం మరియు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ,ముందుగా రెండు నెలల నుండి బిజెపి పార్టీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ గెలుపు కోసం రాత్రి బవలు పనిచేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు, వారి కష్టం వృధా కాకుండా పెద్దపల్లి పార్లమెంట్ ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా గోమాస శ్రీనివాస్ గెలుస్తున్నాడని అన్నారు.

బిజెపి కి రైతులు, మహిళలు, యువకులు, ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరు కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పది సంవత్సరాలలో సుపరిపాలన పై విశ్వాసంతో ఓటు వేశారు. ఎవరిని అడిగిన ప్రతి పది మందిలో ఏడు, ఎనిమిది మంది బిజెపి పార్టీకే ఓటు వేశం అంటున్నారు . గత ఎన్నికలలో కూడా ఏలాంటి ప్రభావం లేని ఆదిలాబాద్, నిజామాబాద్ పార్లమెంటులలో బిజెపి గెలవడం జరిగిందని, అలాగే కరీంనగర్ పార్లమెంటులో మెజార్టీగా ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న ఆ పార్లమెంటులో బండి సంజయ్ కుమార్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా గెలవడం జరిగిందని, ఫైనల్ గా గెలుపోటములు నిర్ణయించేది కేవలం ఓటర్లు మాత్రమే 100% ప్రతి బూతులో, ప్రతి ఊర్లో బిజెపి గెలవాలని బిజెపికి ప్రజలు స్వతగ ఓటు వేయడం జరిగినదని అన్నారు. వారికి పేరుపేరునా ధన్యవాదాలు . అంతకముందు పార్టీల 60 సంవత్సరాల పాలనలో లేని నీతివంతమైన ధర్మబద్ధమైన పాలన మోడీ 10 సంవత్సరాల పాలనలో ప్రజలు చూడడం జరిగిందని, మోడీ ప్రధానమంత్రి అయినంక మన దేశ జిడిపి పెరిగింది, ప్రపంచస్థాయిలో అనేక రంగాలలో ముందుకు పోవడం జరిగింది,ప్రజలకు వారు సమర్థవంతమైన పాలన బలమైన లీడర్షిప్ ను ఈ భారతదేశానికి వారు అందించారు. వారు మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించి చట్టసభలలో పోయే విధంగా అవకాశం కల్పించారు. అలాగే దళిత వర్గానికి న్యాయం చేయడమే కాకుండా దళిత వర్గంలో ఉన్నటువంటి ఉపకులాలకు మేలు చేసేలా కమిషన్ను కూడా వేయడం జరిగినది. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని బిజెపి పార్టీ కట్టుబడి ఉన్నది కాబట్టే ఈ పార్లమెంట్లో బీసీలు అత్యధికంగా బిజెపికి ఓట్లు వేయడం జరిగింది. అలాగే బడుగు బలహీన వర్గాలకు టిఆర్ఎస్ ,కాంగ్రెస్ ద్వారా జరగని న్యాయం బిజెపి ద్వారా జరుగుతుంది. మోడీ పాలనలో 500 సంవత్సరాల క్రితం కూల్చబడినటువంటి రామాలయాన్ని ఎంతోమంది రాజులతోటి,





స్వతంత్రం వచ్చిన తర్వాత గత ప్రభుత్వాలతోటి కానీ రామజన్మభూమి సమస్య మోడీ ద్వారా పరిష్కరించబడింది. మోడీ ఏది చెప్తే దానికి కట్టుబడి అభివృద్ధి చేస్తారని ప్రజలు ,అనేక వర్గాలు, మేధావులు, రైతులు ,యువత విశ్వసించారు కాబట్టి మోడీ పై విశ్వాసంతో బిజెపి పార్టీ ఓటు వేయాలని యువత ,మహిళలు నిరుద్యోగులు ఉద్యోగస్తులు, రైతులు స్వతగా విశ్వసించారు, మోడీ ని మరోసారి ఈ దేశ ప్రధానిగా చేయాలని వారు అనుకున్నారు కాబట్టి ఈ పెద్దపల్లి పార్లమెంటును గెలిపించి ఈ పెద్దపల్లి ప్రజలు మోడీ కి కానుక ఇవ్వడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి అండగా ఉన్న పెద్దపల్లి పార్లమెంట్ ,అసెంబ్లీ ప్రజలకు, మహిళలకు యువతకు రైతులకు, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ , తంగెడ రాజేశ్వరరావు పోల్సని సంపత్ రావు,

మండల అధ్యక్షులు కావేటి రాజగోపాల్ ,మేకల శ్రీనివాస్ ,కొదాటి రమణరావు ,రాజన్న పటేల్, కారంగుల శ్రీనివాస్, కొప్పుల మహేష్, చిలువేరు సంపత్ ,కూకట్ల నాగరాజు ,కౌన్సిలర్ రాజం మహంత, కృష్ణ ,ఈర్ల శంకర్ ,ఎర్రోళ్ల శ్రీకాంత్, పెంజర్ల రాకేష్ ,వేల్పుల రమేష్ ,గుడ్ల సతీష్, చిలుక తిరుపతి మధుకర్ పలువురు పాల్గొన్నారు

# నీళ్ల కోసం ఇబ్బంది పడుతున్న మోత్కూరు గ్రామస్తులు





చెప్పిన పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్ అధికారులు

ప్రధాన రహదారిపై నీళ్ల బిందెలతో ధర్నా

**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)**

పరిగి నియోజకవర్గ, దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో, గత వారం రోజుల నుండి నీళ్లు రావడంలేదని మంగళవారం నాడు గాలి పోచవ్వ కాలనీవాసులు ప్రధాన రహదారిపై నీళ్ల బిందెలతో ధర్నాకు దిగారు గత వారం రోజులుగా నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మోత్కూరు గ్రామస్తులు వాపోయారు స్పెషల్ ఆఫీసర్లకు పై అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు, అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని మోత్కూర్ గ్రామ మహిళలు డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు.



## పరిస్థితి విషమం,
## శంషాబాద్ ఆర్గాన్ హస్పిటల్ కు తరలింపు.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి,కోమాలోకి వెళ్లిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన పోలేమోని జంగయ్య కుమారుడు పోలేమోని భాను ఉదయం డ్యూటీకి వెళ్తున్న క్రమంలో పాపిరెడ్డి గూడ నుండి వెల్జర్ల మధ్యలో ఉన్న ఆరెగూడెం మైసమ్మ వద్ద కోళ్ల వాహనం ఢీకొని ప్రమాదం జరిగిందన్నారు.గాయపడిన యువకుడిని శంషాబాద్ ఆర్గాన్ హస్పిటల్ లో జాయిన్ చేశారన్నారు.ప్రస్తుతం కోమాలోకి వెళ్ళడం జరిగిందని తెలిపారు.

# పదేళ్లలో.. విఫలమే తప్ప, వికసిత్ ఎక్కడ?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

2014 ఎన్నికలకు ముందు, సంవత్సరానికి రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించిన మోదీ సర్కార్ ఈ పదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో, ఎన్ని ప్రభుత్వ కంపెనీలు ప్రైవేటుపరం చేసి ఎన్ని ఉద్యోగాలు తొలగించిందో లెక్క చెప్పాలి.ఈ 10 ఏళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు బాకీ పడిన మోదీకి దేశంలో రోజురోజుకు కోట్లల్లో నిరుద్యోగులు పెరిగిపోతుంటే కనబడడం లేదా?

దేశంలో బడా పారిశ్రామిక కంపెనీలు సైతం ఉద్యోగాలు కల్పించలేక ఉన్న దివాలా తీస్తున్నాయి. ఉన్నత చదువులు చదివిన వారు సైతం ఉద్యోగాలు దొరక్క నిరుద్యోగులుగా మారుతున్నారు. ఇక్కడ ఉపాధి లేక దేశం విడిచి విదేశాలకు వెళుతుంటే, విదేశాలలో కూడా ఉపాధి లభించని పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితిలో నిరుద్యోగులను మోసం చేసే విధంగా 'అగ్నిపథ్' తీసుకొచ్చి కేవలం నాలుగు సంవత్సరాలకే ఉద్యోగ పదవీ విరమణను పరిమితం చేయడంతో దేశవ్యాప్తంగా తీవ్రమైన ఆగ్రహావేశాలతో నిరుద్యోగ యువత ఉన్నారు. విదేశాల్లో ఉద్యోగాలంటూ విదేశీ బాట పట్టిన భారతీయులని అక్కడి యుద్ధాలలో, వివక్షల కారణంగా అమాయకులైన భారతీయులను బలి చేశారు. అయినా మోడీ ప్రభుత్వం తమకేమి పట్టనట్టు వ్యవహరించింది.

పదేళ్లు ఎవరికోసం పనిచేసింది?

మోదీ, దేశంలోని వెనుకబడిన వర్గాల నుంచి పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాననీ చెప్పి, తన గుజరాత్ మిత్రులను మాత్రమే ప్రపంచ కుబేరులను చేసి, పేదలను మరింత పేదలుగా చేశారు. మేకిన్ ఇండియా అంటూ నిత్యం స్వదేశీ వస్తువులు వాడాలని మాట్లాడే మోదీ.. స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహాలు ఇవ్వలేకపోయాడు. వారికి ఉపాధి సృష్టించలేకపోయాడు. కొత్తగా యూనివర్సిటీలను, పారిశ్రామిక సంస్థలను స్థాపించలేక, ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటూ, ప్రైవేటు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వారికి 16 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. కానీ అర్ధాకలితో ఉంటూ 140 కోట్ల మంది అవసరాలను తీర్చడానికి తమ చెమటను దారపోస్తున్న రైతులకు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయలేకపోయాడు. కనీసం పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదు, పైగా రైతులను తీవ్రవాదులను చూసినట్టు చూసి వారిపై తుపాకులు ఎక్కుపెట్టాడు. అంటే బీజేపీ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తుందో అర్థం అవుతుంది. స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తానని చెప్పినా కనీసం గ్రామీణ ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం గాని, వాటికి మార్కెట్లను గానీ సృష్టించలేదు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తానని వారిపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని వెనకేసుకొస్తున్నడు. ఎలక్ట్రోరల్ బాండ్లతో బీజేపీ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయినా.. తామేదో దేశానికి మంచి చేశామని అనుకుంటున్నారు. అలాగే దేశంలో డిజిటల్ ఇండియా అంటూ వ్యక్తిగత సమాచారం ఆన్లైన్ చేయించారు. కానీ సైబర్ నేరగాళ్ల బరితెగింపులతో పౌరుల సమాచారానికి, ఆన్లైన్ లావాదేవీలకు భద్రత లేకుండా పోయింది. ఇప్పటికే దాదాపు 16 లక్షల కేసులు సైబర్ క్రైమ్లో నమోదయ్యాయి. మనదేశంలోని సైబర్ భద్రత ఉల్లంఘనలపై విదేశీ సంస్థలు చెబితే తప్ప మనకు తెలియని దుస్థితిలో మోదీ డిజిటల్ ఇండియా పాలన ఉంది.



ఆర్థిక పరిస్థితి మార్చలేకపోయారు..

లక్షల కొద్ది డబ్బులు పెట్టి చదువుకోలేని పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను, యూనివర్సిటీలో చదివే స్కాలర్స్కు ఫెలోషిప్లు కూడా ఇవ్వలేకపోయారు. దేశంలో ఉండే ప్రతి నదినీ అనుసంధానించి వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని ఒడిసిపట్టి తాగు, సాగునీటి కోసం దేశంలో ప్రతి మారుమూల ప్రాంతానికి నీరు అందిస్తానని గొప్పగా ప్రచారం చేసుకున్న మోదీ, చేతులెత్తేసి కనీసం ఆ నీటిని నిలువ చేయాల్సిన భారీ ప్రాజెక్టులను కట్టలేదు. కాలువలు తొవ్వలేదు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య సరిగ్గా నీటి పంపకాలు చేయలేకపోయారు. అలాగే తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలోని హక్కులను ఇప్పటికీ నెరవేర్చలేకపోయింది. ఇప్పటికీ రిజర్వేషన్ ఫలాలు లేని కులాలకు రిజర్వేషన్లు ఇవ్వలేదు. ఆరోగ్యం పాడైతే అడవుల్లో నివసించే ఆదివాసీ బిడ్డలకు అందుబాటులో ఆసుపత్రులను, ఆ ప్రాంతాల్లోకి అంబులెన్స్ వెళ్లడానికి రవాణా సౌకర్యం కల్పించలేనీ మోదీ ఆదివాసీ గిరిజనులకు హక్కులు ఎలా ఇస్తాడు?, కరోనా సమయంలో కూలీలు నరకయాతన అనుభవిస్తూ ప్రాణాలు వదిలితే, వారి బాధలను బీజేపీ ప్రభుత్వం, దేశం కళ్ళారా చూస్తూ ఉండిపోయింది. కానీ వారి ఆకలిని తీర్చే, ఆర్థిక పరిస్థితిని మార్చే పని కల్పిస్తానని గ్యారెంటీ మాత్రం ఇవ్వలేకపోయారు.

ఘోరమైన వైఫల్యాలు..

ప్రపంచంలో మానవాభివృద్ధి సూచీలో.. ఆకలిలో, పేదరికంలో, పత్రికా స్వేచ్ఛలో, సంతోషంలో, మౌలిక వసతులు, విద్య, ఉపాధి కల్పించడంలో మనం స్థానం ఎక్కడో చివరలో ఉంది. ఇప్పటికీ దేశంలో 80 కోట్ల మందికి పైగా ఇప్పటికీ రేషన్ బియ్యమే ఆధారంగా బతుకుతున్నారు. అంటే మన ఆర్థిక వ్యవస్థ ప్రజలకు అన్నం పెట్టే ఆధారం చూపించలేకపోయింది. దేశ ఆదాయం కాకుండా వ్యక్తి తలసరి ఆదాయం పెంచలేని ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా ఎలా ఎదుగుతుంది? దేశం అనేక సమస్యలతో కొలువుదీరిన వాటికి పరిష్కారం చూపించలేక, ఈడీ, సీబీఐలతో ముఖ్యమంత్రులనే అక్రమంగా అరెస్టు చేస్తూ, దేవుడి పేరుతో, సీఏఏ చట్టంతో, మత రాజకీయాలతో, మంగళసూత్రాలతో ప్రజల మానసిక అంశాలపై దెబ్బకొట్టి వారి విలువైన ఓటును దొంగిలించే పనిలో బీజేపీ పరివారం ఉంది. అసలు దేశంలో మతం కాకుండా ప్రజల ఆర్థిక అభివృద్ధిను పెంచే అభివృద్ధి ఎక్కడుందో తెలియదు. మోడీ పదేళ్ల పాలన విఫలమే తప్ప, వికసిత్ ,భారత్ ఎక్కడ ఉంది? ఇలాంటి ఘోరమైన వైఫల్యాలే ఇండియా కూటమి గెలుపుకు నాంది కాబోతుంది.

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి





-సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్

భువనగిరి మే 14 ప్రజా గొంతుక ప్రతినిధి

చౌటుప్పల్ మండలంలోని జై కేసారం గ్రామంలో రైతులు పండించిన పంటను నేటి వరకు ప్రభుత్వం వద్దు కొనుగోలు చేయడంలో జాప్యం ఎందుకు చేస్తున్నదో అర్థం కావడం లేదని వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మంగళవారం మార్కెట్ యాడ్ లో ధాన్యాన్ని పరిశీలించి వెంటనే కొనుగోలు చేయాలని ఫోన్ ద్వారా కలెక్టర్ ఆర్డిఓ తో మాట్లాడినట్టు తెలిపారు.

# ప్రపంచ సైక్లింగ్ ఛాంపియన్షిప్ లో రెండవసారి దేవాన్ష్ రెడ్డి

-పుట్టిన పులిగిల్లకే గర్వకారణం

-ఎల్లలు దాటిన తెలుగు తేజం ఘనత

-స్పిరిట్ ఆఫ్ ది స్కూల్ అవార్డు పొందిన దేవాన్ష్ రెడ్డి

**భువనగిరి మే 14 ప్రజా గొంతుక ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా పులిగిల్ల గ్రామానికి చెందిన కోలన్ కమలాకర్- జ్యోతి రెడ్డి వృత్తిరీత్యా ఐర్లాండ్ లో స్థిరపడ్డారు. వారి కుమారుడు కోలన్ దేవాన్ష్ రెడ్డి 2024 యు సి ఐ బి ఎం ఎక్స్ రేసింగ్ యుసిఐ ప్రపంచ సైక్లింగ్ ఛాంపియన్షిప్ రాక్ హిల్, సౌత్ కరోలినా, యూ ఎస్ ఏ లో 2024 మే పన్నెండు నుండి పద్దెనిమిది వరకు జరుగుచున్న పోటిలో వరుసగా రెండవ సారి స్థానం సంపాదించాడు.సరుకు కరుకు ఉన్నవాళ్ళ క్రీడ ,మెరుపువేగంతో సైకిల్ తొక్కాలంటే సత్తావున్నవారికే సాధ్యం పిక్కబలంతోపాటు దండిగా గుండెబలంతో దూసుకెళ్తున్న వండర్ బాయ్ రెండవసారి ప్రపంచ చాంపియన్షిప్ లో పేరునిలుపుకోవటం అది ఒక దేవాన్ష్ రెడ్డి కే సాధ్యమైందని,ఇలాంటి సైక్లింగ్ క్రీడలు భారత్ లో కూడ అవకాశం కల్పించాలని పలువురు క్రీడాభిమానులు కోరుచున్నారు.ఈ సందర్భముగా దేవాన్ష్ మాట్లాడుతూ నా కృషికి ప్రొత్సహం అందించిన అమ్మనాన్నలకు మరియు గురువులకు మరియు శ్రేయోభిలశులకు దన్యవాదములు తెలిపారు.2023 జూన్ లో ప్రాథమిక విద్య పూర్తి చేసి స్కూల్ గ్రాట్యుయేషన్ సెలెబ్రేషన్స్ సందర్బంగా ఎనిమిది సంవత్సరాలకు గాను విద్య ,క్రీడలు,కైండ్నెస్

సోషల్ సర్వీస్ మరియు క్రమశిక్షణ లో మంచి ప్రతిభ కనబరిచినందుకు కు గాను మొత్తం బ్యాచ్ లో ఉత్తమ విద్యార్థి గా గుర్తించి స్పిరిట్ ఆఫ్ ధి స్కూల్ అవార్డ్ ను బహుకరించారు. అంతర్జాల మాధ్యమాల ద్వారా విశయం తెలుసుకున్న పులిగిల్ల ప్రజలంత ఆనందముతో స్విట్లు పంచుకొని దేవాన్ష్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.చిన్న వయసులోనే సైక్లింగ్ లో సత్తా చాటుతూ విశ్వప్రపంచంలా గొప్పపేరు తెచ్చిన చిన్నారి కోలన్ దేవాన్ష్ రెడ్డికి వాకిటి రామ్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు

ఉన్నతాశయంతో కుమారునికి ఉజ్వల భవిష్యత్ అందిస్తూ

పుణ్య పులిగిల్ల పేరును ప్రపంచ వ్యాప్తంగా వినిపంచి, నేటి యువతీయువకులకు ఆదర్శముగా నిలుస్తున్న కోలన్ కమలాకర్ రెడ్డి జ్యోతి దంపతులకు, కుటుంబ సభ్యులకు చేయూత ఫౌండేషన్ చెర్మన్ వాకిటి రామ్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు .మరియు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.







# ఒక్క ఓటు దేశ భవిష్యత్తును నిలబెడుతుంది



**కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..**
**మహమ్మద్ ఇబ్రహీం**
**ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

ఒక్క ఓటు దేశ భవిష్యత్తును నిలబెడుతుంది పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి షాద్నగర్ నియోజకవర్గం కేశపేట మండలం పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ మహమ్మద్ ఇబ్రహీం కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన కేశంపేట్ మండల్ ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన పార్టీ అనుబంధ సంఘాల మరియు యువతి యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక కార్యకర్తలు భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు..

## ఒంటికాలిపై కఠోర దీక్ష చేసి ఆకాశం నుండి గంగను భూమి పైకి తీసుకువచ్చిన గొప్ప ఋషి.



**సగర (ఉప్పర)సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి.**
**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**

షాద్ నగర్ డివిజన్ లో శ్రీ భగీరథ మహర్షి జయంతిని సగర (ఉప్పర) సంగం షాద్ నగర్ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సగర (ఉప్పర) సంగం షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు కంకల్ కృష్ణ సగర మాట్లాడుతూ,,,భగీరథ మహర్షి సగరుల ఆరాధ్య దైవం,ఆయన ఒంటికాలిపై కఠోరమైన దీక్ష చేసి ఆకాశం నుండి గంగను భూమి పైకి తీసుకురావడం జరిగింది కొనియాడారు.అదేవిధంగా సగరులను బిసి- డి నుండి బిసి- ఏ లోకి మార్చాలని భగీరథని యొక్క జయంతిని అధికారికంగా నిర్వహించాలి అని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.వెనుకబడిన సంచార జాతికి చెందిన సగర (ఉప్పర) లకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని సగరుల కుటుంబాలు ఆర్థికంగా ఎదిగే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ కోశాధికారి వావిలాల జగదీశ్ సగర,రంగారెడ్డి జిల్లా కోశాధికారి వావిలాల దామోదర్ సగర,రాజు సగర,చందు సగర,వెంకట్ దాస్ సగర,వెంకట స్వామి సగర, రవి సగర,శ్రీనివాస్ సగర,కొమ్ముల విష్ణు సగర, శ్రవణ్ సగర,మని సగర,బిక్షపాతి సగర,మరియు కాలనీ వసూలు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద కుటింబానికి జగన్ మోహన్ రెడ్డి అండ



**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**

చౌటుప్పల్ మున్సిపల్ 08 వ వార్డు లక్కారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చాట్లబాలయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి వైద్య ఖర్చుల నిమిత్తం, మానవతా దృక్పథం తో సురుకంటి జగన్ మోహన్ రెడ్డి రూ.5,000/-ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనరెడ్డి స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,ఊదరి వెంకటేష్ మహాజన్,దేశెట్లబిక్షం,కడుపు నర్సింహా,కడుపు ఉపేందర్, కడుపు వెంకటయ్య. తదితరులు పాల్గొన్నారు

## కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వమే ఏర్పడుతుంది బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి

**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 14**



తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల ముగియడంతో సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు పత్రిగా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ డబల్ డిజిట్ కైవసం చేసుకుంటుందని అదేవిధంగా కేంద్రంలో మళ్లీ భారతీయ జనతా పార్టీ అధికారంలో వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు నాయకులకు అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి, అనంతరావు కులకర్ణి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు, పటాన్చెరు నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ కొత్త తదితరులు పాల్గొన్నారు..

# దేశ సంపద ప్రజల ఆస్తులను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

**ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**
**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక సీట్లు వస్తాయని దేశంలో ఇండియా కూటమిదే అధికారం చేపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయం సాధించబోతున్నారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.200 యూనిట్ల ఉచిత కరెంటు పొందిన ఓటర్లకు, ఆర్టీసీలో ప్రయాణం చేసిన మహిళా ఓటర్లకు, రూ.500కే సిలిండర్లు లబ్ధి పొందిన ఓటర్లకు, భవిష్యత్తులో ఇందిరమ్మ ఇండ్లు, రూ.4000 పెన్షన్, రూ.2 లక్షల రైతు రుణమాఫీ ఆకాంక్షించి కాంగ్రెస్ కు ఓటేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ దేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నిలబడాలి అంటే ప్రజల ఆస్తులు, సంస్థలు ,వ్యవస్థలు , వనరులు అన్నీ కూడా ప్రజలకే ఉండాలని ఈ దేశ ప్రజలు పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొన్నారని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అందుకే దేశ సంపదను కాపాడుతున్న కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు విశ్వసించి జరిగిన లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించబోతున్నట్లు పోలింగ్ సరోలింగంబట్టి స్పష్టంగా తెలుస్తోందని, ఈ రాష్ట్రంలో 12 నుండి 14 స్థానాలు కాంగ్రెస్ పార్టీకి వస్తున్నాయని అయన అన్నారు. దేశంలో కూడా కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడో పాదయాత్ర మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు చేపట్టిన బస్సు యాత్ర ఈ దేశ జీవన విధానం , ఆర్థిక పరిస్థితులు పరిరక్షణ పై స్పష్టత ఇస్తూ అతి పెద్ద లౌకిక ప్రజాస్వామ్య దేశంగా ఉండటానికి పొంచి ఉన్న అతిపెద్ద ప్రమాదాన్ని కూడా ప్రజలకు వివరిస్తూ కొన్ని సంవత్సరాలుగా దేశంలో ఎంతో పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిలిచిందని అన్నారు. ఆ పోరాటాల ఫలితాలు తప్పనిసరి గా జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా చూపించబోతున్నారని అన్నారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని , ద్వారా దేశంలో ఉన్న దేశ సంపదను కాపాడేందుకు రాబోయే ప్రభుత్వం చర్యలు చేపడుతుందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీ ల ద్వారా అధికారంలోకి వస్తుందని స్పష్టం అవుతుందని అయన పేర్కొన్నారు. ఆర్థికపరమైన, సామాజిక పరమైన భావజాలాన్ని పక్కనపెట్టి కొన్ని రాజకీయ పార్టీలు వారిపై వారు నమ్మకం కోల్పోయి వేరే రకరకాల విషయాలు రాజకీయాలకు సంబంధం లేని అంశాలను చెప్పించి లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేయగా వీటన్నింటినీ ప్రజలు గమనించి ప్రజాస్వామ్యానికి కావాల్సిన అంశాలనే తీసుకొని నిలబడేది ప్రజల పక్షాన ఉండేది కాంగ్రెస్ పార్టీ అని కేంద్రంలో తప్పకుండా ఇండియా కూటమి అధికారం ఏర్పాటు చేస్తుందన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు బిగ్ అలర్ట్.. మరికొద్ది గంటల్లో ఈ జిల్లాలో వర్షాలు

**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 14**





వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరోసారి చల్లటి కబురు చెప్పింది. ఈ రోజు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని. అంచనా వేసింది. తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్, సంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, భువనగిరి, మెదక్, కామారెడ్డి జిల్లాలో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురువనున్నట్లు తెలిపారు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ప్రకాశం జిల్లా, అనకాపల్లి జిల్లాలో ఈదురు గాలులు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఐఎండీ అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే మంగళవారం తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసాయి. అలాగే హైదరాబాద్ మహానగరంలో కురిసిన భారీ వర్షానికి పట్టణం అతలాకుతలం అయింది. దీంతో రాష్ట్రంలో వాతావరణం చల్లబడినప్పటికి మళ్లీ ఎండలు దంచికొట్టాయి

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..

**- ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్**



ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి, జిల్లపల్లి నరేందర్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన చేవెళ్ల పార్లమెంట్,మండల్ ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతగానో కృషి చేసిన పార్టీ అనుబంధ సంఘాలు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, బ్లాక్ కాంగ్రెస్ తదితర సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు..

# ఈ.వీ.ఎం.స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా

**రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.**
**ప్రజా గొంతుక న్యూస్.మంచిర్యాల జిల్లా.రామగుండం పోలీస్**



కమీషనరేట్ పరిధి పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి పోలింగ్ బూత్ దగ్గర పోలీసు శాఖ తరుపున కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగింది. ఓట్ల లెక్కింపు మాత్రమే మిగిలి ఉంది అని, ఈవిఎం ల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడు అంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) పేర్కొన్నారు

పెద్దపల్లి పార్లమెంట్ పరిధి పెద్దపల్లి జిల్లా మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గల ఈవిఎం ల భద్రత కోసం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, పన్నూర్, రామగిరి మండలం లో ఏర్పాటు చేసినారు మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గంల ఈవిఎం ల భద్రత కోసం ఐజా ఇంజనీరింగ్ కళాశాల, ముల్కల, మంచిర్యాల స్ట్రాంగ్ రూమ్స్ ను సందర్శించి భద్రత ఏర్పాట్లు లను పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి అధికారులకు సూచనలు పలు ఆదేశాలు జారీ జారీ చేసినా రు ఈ సందర్భంగా సీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ..

ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచామని తెలిపారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పహారా కాస్తున్నారు. ఎలాంటి ప్రమాదానికి, అగ్నిప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచాం. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటుంది, సి సి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది , ఈ స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర ఒక ఏసీపీ పర్యవేక్షణ లో ఒక సీఐలు, ఇద్దరు ఎస్ఐలతో పాటు ఇతర సిబ్బందితో 24ల7 విధులు నిర్వహిస్తున్నారు.

సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ మల్లారెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, మంచిర్యాల మహిళ పిఎస్ ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య, ఎస్ఐ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కొరకు కష్టపడిన కార్యకర్తల సేవలు మరువలేనివి

## -ఒక్క ఓటు దేశ భవిష్యత్తు తలరాతను నిలబెడుతుంది కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.. బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా నిలబడి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఒక్క ఓటు దేశ భవిష్యత్తును, తలరాతను నిలబెడుతుందని అన్నారు. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండలం బ్లాక్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన మండల ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన పార్టీ అనుబంధ సంఘాలకు మరియు యువతి,యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక కార్యకర్తలు భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

## అమనగల్లు ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షునిగా షేక్ హమీద్

కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)



ఆమనగల్లు : ఆమనగల్లు ప్రెస్ అసోసియేషన్(రి. నెం. 432) నూతన అధ్యక్షునిగా ఆమనగల్లు పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ షేక్ హమీద్ (ప్రజాతంత్ర) ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ వివరాలను ఆయన ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా సిహెచ్. వెంకటేశ్వర్లు (ఈనాడు) ప్రధాన కార్యదర్శిగా బోడ నరేష్ (దిశ) సహాయ కార్యదర్శిగా ఎర్ర శ్రీనివాస్ రెడ్డి (వెలుగు) ఉపాధ్యక్షులుగా జంతుక యాదయ్య (నమస్తే తెలంగాణ) కోశాధికారిగా ఎంఏ. అజీమ్ (విశాలాంధ్ర) సభ్యులుగా కోరే. రవి (తెలంగాణ ఎక్స్ప్రెస్) మీర్జా. ఇమ్రాన్ బేగ్ (మన సాక్షి) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ ఆమనగల్లు విలేకరులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా హమీద్ ను పలువురు సన్మానించి అభినందనలు తెలిపారు.

## కార్పోరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం...

- షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నాగైలేశ్వర్



ప్రజా గొంతుక పెద్దపల్లి :

2024-25 విద్యా సంవత్సరమునకు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ వారిచే కార్పోరేట్ కళాశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నాగైలేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు 2024 మార్చిలో 10వ తరగతి పరీక్షలలో 7.0 జిపిఏ కంటే ఎక్కువ మార్కులు వచ్చిన ఎస్సీ,ఎస్టీ, బి.సి,ఇ.బి.సి, మైనార్టీ, డిజేబుల్డ్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు %ఎఝ్.వశ్రీఖఅస్త్రుఖఝవజూఖుం.ఎన్త్రన్త్ర.న్త్రశీజ.ఱఅ% లో మే 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ప్రభుత్వ, ఎయిడెడ్, ఆశ్రమ, ప్రభుత్వవసతి గృహాలు, కెజిబివి పాఠశాలలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, నవోదయ, ఆదర్శ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు అని, అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు తప్పనిసరిగా గడిచిన ఏడు సంవత్సరముల స్టడీ సర్టిఫికెట్స్, మీ సేవా నుండి పొందిన కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, 10వ తరగతి మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డులను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకము నందు ఉత్తీర్ణులైన విద్యార్థులు సిబియస్ఇ ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అని, వారి ఎస్.ఎస్.సి., ఇతర వివరాలను కార్యాలయం పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనం లోని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, పెద్దపల్లి నందు సంప్రదించి ఆన్లైన్లో(ఈ-పాస్ వెబ్సైట్) వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఓటర్లు ఎక్కువ పోలింగ్ బూత్ లు తక్కువ

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం డి.నాగవరం గ్రామ బిఆర్ఎస్ నాయకులు తోరుపునూరి బాల్ రాజ్ మాట్లాడుతూ డి.నాగవరం గ్రామ పంచాయతికి సంబందించి మొత్తం 2471 ఓటర్లు ఉన్నారని అన్నారు.గ్రామానికి సంబందించి 59, 60,61 మొత్తం మూడు పోలింగ్ బూత్ లను ఆదికారులు కేటాయించారాని అన్నారు. 59వ బూత్ లో 1183 మంది ఓటర్లను,60వ బూత్ 856 మంది ఓటర్లను,61వ బూత్ లో 432 మంది ఓటర్లను ఓటువేసె విదంగా అనుమతించడం జరిగిందని అన్నారు.కాని 59వ బూత్ లో ఎక్కువ మంది ఓటర్లను ఓటువేసె విదంగా అనుమతించడం వల్ల ఓటర్లు చాల ఇబ్బంది పడ్డారని అన్నారు.మిగతా 60,61వ బూత్ లో చాల తక్కువ మంది ఓటర్లను కేటాయించాడం వల్ల అయా బూత్ లలో ఓటింగ్ తొంరగా కావడం జరిగిందని అన్నారు.అందువల్లన 59,60,61బూత్ లకు సమాన ఓటర్లను కేటాయించాలని లేని యెడల ఇంకొక బూత్ ను కొత్తగా కేటాయించాలని ఆదికారులను ఆయన కోరారు.

## ఎన్నికల పత్రాల పరిశీలన...



- పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

లోక్ సభ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు

మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు/ ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఈవీఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్ లకు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూములకు తరలించామని అన్నారు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గతం కంటే అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు

ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారి జే. అరుణశ్రీ, దివాకర, వి.హనుమా నాయక్, బి.గంగయ్య, చంద్రకళ, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు పూర్తి...



- పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు ప్రక్రియను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మంథని, పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను మంగళవారం ఉదయం స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని కలెక్టర్ తెలిపారు ఈవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు జే. అరుణశ్రీ, దివాకర,బి. గంగయ్య, వి.హనుమా నాయక్, ఏ.సి.పి.లు, సి.ఐలు, మంథని ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారి తూము రవీందర్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ లలో ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు...

ప్రజా గొంతుక పెద్దపల్లి :




జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు ప్రక్రియను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గడ్డం వంశీ.





ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి

పార్లమెంటు ఎన్నికలు పూర్తయిన సందర్భంగా మంగళవారం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణా . పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా వారికి వివరించారు.

## ప్రజా గొంతుక కథనానికి స్పందించిన మోత్కూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాములు







సమస్యను ప్రజా గొంతుక పత్రికలో వచ్చిన వెంటనే స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించిన అధికారులు

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ,దోమ మండల పరిధిలోని,మోత్కూర్ గ్రామంలో,గాలి పోచమ్మ కాలనీ ప్రజలు గత కొన్ని రోజుల నుండి వాటర్ రావడం లేదని సమస్య చెప్పగా తక్షణమే అక్కడికి పంచాయతీ కార్యదర్శి అక్కడికి చేరుకొని ఏ సమస్య తెలుసుకొని కాలనీ ప్రజలు అవసరం ఉన్న సింగల్ పీస్ మోటార్ బిగించి సమస్య పరిష్కరించడం జరిగింది, నీళ్ల సమస్య ఉందని ప్రజా గొంతుక పత్రికలో వచ్చిన వార్తను చదివి వెంటనేగ్రామపంచాయతీ కార్యదర్శి రాములు పై అధికారులు వెంటనే స్పందించి సమస్యను గంటలోపే పరిష్కరించడం జరిగింది, కాలనీ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు రావడం జరుగుతుంది కానీ మోటార్నీలో తాగడం కోసం కావాలని ఆందోళన చేయగా అట్టి విషయం పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పంచాయితీ కార్యదర్శి మధ్యాహ్నం వరకు అట్టి సమస్యను పరిష్కరించడం జరిగింది మరియు మిషన్ భగీరథ వాటర్ కూడా ప్రతి ఒక్కరు త్రాగాలని అవగాహన కలిగించడం జరిగింది, అనంతరం గాలిపోచమ్మ కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది

## మతిస్థిమితం లేని మహిళలను చేరదీసిన ఆర్కె ఫౌండేషన్

ప్రజాగొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు




రాత్రి 12 గంటల సమయంలో ఒక మహిళ ఖమ్మం నుండివైరా వెళ్లే హైవే రోడ్డు మధిర మండలం కృష్ణాపురం గ్రామం డాబా ప్రక్కన సొమ్మసిల్లి పడిపోగా స్థానికుల సమాచారం మేరకు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్న భూషిత సంఘటన స్థలానికి చేరుకొని సదరు మహిళ కు వైద్య చికిత్సలు అందించి రూరల్ పోలీస్ వారికి తెలియజేసి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి తరలించడం జరిగింది. సదరు మహిళ పేరు రాములమ్మ గా తెలియజేయగా మిగతా వివరాలు ఏమి చెప్పలేకపోతున్నది దయచేసి ఈ మహిళకు సంబంధించిన వారు లేదా తెలిసినవారు ఉంటే మధిర రూరల్ పోలీసులకు గాని ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారికి గాని తెలియజేయగలరు.

## మృతురాలి కుటుంబానికి అండగా....

**అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్**

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో యాట వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను 5000 రూపాయలు కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వడ్ల నరసయ్య, బిక్షపతి ,పిట్టల బాలరాజు, యాట సత్తయ్య, కురాము వెంకటయ్య, గొట్టి రవి, కొంక కనకయ్య, శ్రీకాంత్, . యాట బిక్షపతి. తదితరులు పాల్గొన్నారు..

## కష్టపడిన కార్యకర్తల సేవలు మరువలేనివి

**కంటికి రెప్పల కార్యకర్తలను పార్టీ కాపాడుకుంటుంది...**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల నాగుల వెంకట చారి**

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల నాగుల వెంకట చారి పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా నిలబడి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఒక్క ఓటు దేశ భవిష్యత్తును, తలరాతను నిలబెడుతుందని అన్నారు. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన మండల ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన పార్టీ అనుబంధ సంఘాలకు మరియు యువతి,యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక కార్యకర్తలు భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు పూర్తి

**ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి.**



**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.**

ములుగు మే 14 :స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్త యిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన ఈ వి ఎం యంత్రాలను ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి, మహబూబాబాద్ జిల్లా కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు తరలింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి, ఐటీ డి ఎ పి ఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ లతో కలిసి పరిశీలించారు.

## అందరి సహకారంతో ప్రశాంతంగాఎన్నికలు , ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ లో 69.66 శాతం పోలింగ్ నమోదు :: జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి



**2019 పార్లమెంట్ ఎన్నికల కంటే 3.72 పోలింగ్ శాతం అధికం**

**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.**

అధికారులు, సిబ్బంది, రాజకీయ నాయకులు, ప్రజలు అందరి సహకారంతో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, మహబూబాబాద్ ఎస్టి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ములుగు శాసనసభ నియోజకవర్గంలో 69.66 శాతం పోలింగ్ జరిగి నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని

ఇలా త్రిపాఠి తెలిపారు.

ఏజెన్సీ, తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగినట్లు తెలిపారు. మొత్తం 2,33,191 మంది ఓటర్లకు గాను 1,62,443 మంది ఓటు హక్కును వినియోగించు కున్నారని వెల్లడించారు. ఓటింగ్ లో పాల్గొన్న వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 83,337 ఉండగా, పురుష ఓటర్లు 79,097 మంది, ఇతరులు 09 మంది ఓటు వేశారని అన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో 65.94 శాతం పోలింగ్ నమోదు గాక ఈ ఎన్నికల్లో 69.66 శాతం నమోదు అయినట్లు తెలిపారు.

ములుగు నియోజకవర్గం పరిధిలో ప్రశాంత వాతావరణం నడుమ సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిన దని, ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సక్రమంగా, సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు భాగస్వాము లైన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడం లో సహక రించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ఎన్నికల సమాచారం ఎప్పటి కపుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులను అభి నందించారు.

## పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 67.87 శాతం పోలింగ్ నమోదు ...

**- పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :



మే 13న సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో 67.87 శాతం పోలింగ్ నమోదు అయినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 57 వేల 192 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 83 వేల 482 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని 71.34 శాతం ఓటింగ్ నమోదు అయిందని, అలాగే రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 19 వేల 723 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 35 వేల 330 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 61.59 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు

మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 39 వేల 699 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 67 వేల 750 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 69.98 శాతం పోలింగ్ నమోదు అయిందని, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 2 లక్షల 30 వేల 786 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 69 వేల 258 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని, 73.34 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు

చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఒక లక్షా 93 వేల 778 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 32 వేల 787 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 68.53 శాతం , బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఒక లక్షా 76 వేల 514 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 25 వేల 255 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 70.96 శాతం, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 78 వేల 738 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 69 వేల 591 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 60.84 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల పరిధిలో మొత్తం 15 లక్షల 96 వేల 430 మంది ఓటర్లు ఉండగా, సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో 10 లక్షల 83 వేల 453 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, 67.87 శాతం పోలింగ్ నమోదైందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీజేపీ పదేళ్లలో.. విఫలమే తప్ప, వికసిత్ ఎక్కడ?

**జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుమ్మరి స్వామి**

కుల్కచర్ల,ప్రజా గొంతుక(ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు, స్వామి అన్నా ట్రస్ట్ చైర్మన్ కుమ్మరి స్వామి మీడియాతో ఇలా మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం 2014 ఎన్నికలకు ముందు,సంవత్సరానికి రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించిన మోదీ సర్కార్ ఈ పదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో,ఎన్ని ప్రభుత్వ కంపెనీలు ప్రైవేటుపరం చేసి ఎన్ని ఉద్యోగాలు తొలగించిందో లెక్క చెప్పాలి.ఈ 10 ఏళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు బాకీ పడిన మోదీకి దేశంలో రోజురోజుకు కోట్లల్లో నిరుద్యోగులు పెరిగిపోతుంటే కనబడడం లేదా?

దేశంలో బడా పారిశ్రామిక కంపెనీలు సైతం ఉద్యోగాలు కల్పించలేక ఉన్న దివాలా తీస్తున్నాయి. ఉన్నత చదువులు చదివిన వారు సైతం ఉద్యోగాలు దొరక్క నిరుద్యోగులుగా మారుతున్నారు.ఇక్కడ ఉపాధి లేక దేశం విడిచి విదేశాలకు వెళుతుంటే, విదేశాలలో కూడా ఉపాధి లభించని పరిస్థితి ఉందని అన్నారు.ఇలాంటి పరిస్థితిలో నిరుద్యోగులను మోసం చేసే విధంగా 'అగ్నిపథ్' తీసుకొచ్చి కేవలం నాలుగు సంవత్సరాలకే ఉద్యోగ పదవీ విరమణను పరిమితం చేయడంతో దేశవ్యాప్తంగా తీవ్రమైన ఆగ్రహావేశాలతో నిరుద్యోగ యువత ఉన్నారు.విదేశాల్లో ఉద్యోగాలంటూ విదేశీ బాట పట్టిన భారతీయులని అక్కడి యుద్దాలలో,వివక్షల కారణంగా అమాయకులైన భారతీయులను బలి చేశారు. అయినా మోడీ ప్రభుత్వం తమకేమి పట్టనట్టు వ్యవహరించిందని మండిపడ్డారు.

పదేళ్లు ఎవరికోసం పనిచేసింది?

మోదీ, దేశంలోని వెనుకబడిన వర్గాల నుంచి పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాననీ చెప్పి, తన గుజరాత్ మిత్రులను మాత్రమే ప్రపంచ కుబేరులను చేసి,పేదలను మరింత పేదలుగా చేశారు.మేకిన్ ఇండియా అంటూ నిత్యం స్వదేశీ వస్తువులు వాడాలని మాట్లాడే మోదీ.. స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహాలు ఇవ్వలేకపోయాడు. వారికి ఉపాధి సృష్టించలేకపోయాడు. కొత్తగా యూనివర్సిటీలను,పారిశ్రామిక సంస్థలను స్థాపించలేక,ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటూ, ప్రైవేటు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వారికి 16 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు.కానీ అర్ధాకలితో ఉంటూ 140 కోట్ల మంది అవసరాలను తీర్చడానికి తమ చెమటను దారపోస్తున్న రైతులకు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయలేకపోయాడు.కనీసం పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదు,పైగా రైతులను తీవ్రవాదులను చూసినట్టు చూసి వారిపై తుపాకులు ఎక్కుపెట్టాడు.అంటే బీజేపీ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తుందో అర్థం అవుతుంది. స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తానని చెప్పినా కనీసం గ్రామీణ ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం గాని,వాటికి మార్కెట్లను గానీ సృష్టించలేదు.మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తానని వారిపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని వెనకేసుకొస్తున్నడు. ఎలక్టోరల్ బాండ్లతో బీజేపీ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయినా.. తామేదో దేశానికి మంచి చేశామని అనుకుంటున్నారు.అలాగే దేశంలో డిజిటల్ ఇండియా అంటూ వ్యక్తిగత సమాచారం ఆన్‌లైన్ చేయించారు. కానీ సైబర్ నేరగాళ్ల బరితెగింపులతో పౌరుల సమాచారానికి,ఆన్‌లైన్ లావాదేవీలకు భద్రత లేకుండా పోయింది.ఇప్పటికే దాదాపు 16 లక్షల కేసులు సైబర్ క్రైమ్‌లో నమోదయ్యాయి.మనదేశంలోని సైబర్ భద్రత ఉల్లంఘనలపై విదేశీ సంస్థలు చెబితే తప్ప మనకు తెలియని దుస్థితిలో మోదీ డిజిటల్ ఇండియా పాలన ఉంది.

దేశంలో ఆర్థిక పరిస్థితిని మార్చలేకపోయారు..

లక్షల కొద్ది డబ్బులు పెట్టి చదువుకోలేని పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను, యూనివర్సిటీలో చదివే స్కాలర్స్‌కు ఫెలోషిప్‌లు కూడా ఇవ్వలేకపోయారు.దేశంలో ఉండే ప్రతి నదినీ అనుసంధానించి వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని ఒడిసిపట్టి తాగు,సాగునీటి కోసం దేశంలో ప్రతి మారుమూల ప్రాంతానికి నీరు అందిస్తానని గొప్పగా ప్రచారం చేసుకున్న మోదీ, చేతులెత్తేసి కనీసం ఆ నీటిని నిలువ చేయాల్సిన భారీ ప్రాజెక్టులను కట్టలేదు. కాలువలు తొవ్వలేదు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య సరిగ్గా నీటి పంపకాలు చేయలేకపోయారు.అలాగే తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలోని హక్కులను ఇప్పటికీ నెరవేర్చలేకపోయింది.ఇప్పటికీ రిజర్వేషన్ ఫలాలు లేని కులాలకు రిజర్వేషన్లు ఇవ్వలేదు.ఆరోగ్యం పాడైతే అడవుల్లో నివసించే ఆదివాసీ బిడ్డలకు అందుబాటులో ఆసుపత్రులను,ఆ ప్రాంతాల్లోకి అంబులెన్స్ వెళ్లడానికి రవాణా సౌకర్యం కల్పించలేనీ మోదీ ఆదివాసీ గిరిజనులకు హక్కులు ఎలా ఇస్తాడు?,కరోనా సమయంలో కూలీలు నరకయాతన అనుభవిస్తూ ప్రాణాలు వదిలితే,వారి బాధలను బీజేపీ ప్రభుత్వం,దేశం కళ్ళారా చూస్తూ ఉండిపోయింది.కానీ వారి ఆకలిని తీర్చే,ఆర్థిక పరిస్థితిని మార్చే పని కల్పిస్తానని గ్యారెంటీ మాత్రం ఇవ్వలేకపోయారు.

ఘోరమైన వైఫల్యాలు..

ప్రపంచంలో మానవాభివృద్ధి సూచీలో.. ఆకలిలో,పేదరికంలో, పత్రికా స్వేచ్ఛలో,సంతోషంలో, మౌలిక వసతులు, విద్య, ఉపాధి కల్పించడంలో మనం స్థానం ఎక్కడో చివరలో ఉంది.ఇప్పటికీ దేశంలో 80 కోట్ల మందికి పైగా ఇప్పటికీ రేషన్ బియ్యమే ఆధారంగా బతుకుతున్నారు.అంటే మన ఆర్థిక వ్యవస్థ ప్రజలకు అన్నం పెట్టే ఆధారం చూపించలేకపోయింది. దేశ ఆదాయం కాకుండా వ్యక్తి తలసరి ఆదాయం పెంచలేని ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా ఎలా ఎదుగుతుంది? దేశం అనేక సమస్యలతో కొలువుదీరిన వాటికి పరిష్కారం చూపించలేక, ఈడీ, సీబీఐలతో ముఖ్యమంత్రులనే అక్రమంగా అరెస్టు చేస్తూ, దేవుడి పేరుతో,సీఏఏ చట్టంతో,మత రాజకీయాలతో,మంగళసూత్రాలతో ప్రజల మానసిక అంశాలపై దెబ్బకొట్టి వారి విలువైన ఓటును దొంగిలించే పనిలో బీజేపీ పరివారం ఉంది.అసలు దేశంలో మతం కాకుండా ప్రజల ఆర్థిక అభివృద్ధిను పెంచే అభివృద్ధి ఎక్కడుందో తెలియదు.మోడీ పదేళ్ల పాలన విఫలమే తప్ప,వికసిత్ ,భారత్ ఎక్కడ ఉంది? ఇలాంటి ఘోరమైన వైఫల్యాల వల్లనే దేశంలో ఇండియా కూటమి గెలుపుకు నాంది కాబోతుందని అన్నారు.

## స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ...

**- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి పోలింగ్ బూత్ దగ్గర పోలీసు శాఖ తరుపున కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగింది. ఇక ఓట్ల లెక్కింపు మాత్రమే మిగిలి ఉంది అని, ఈవిఎం ల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడు అంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) అన్నారు మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ పరిధి పెద్దపల్లి జిల్లా మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గల ఈవిఎం ల భద్రత కోసం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, పన్నూర్, రామగిరి మండలం లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ మరియు మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గంల ఈవిఎం ల భద్రత కోసం ఐజా ఇంజనీరింగ్ కళాశాల, ముల్కల, మంచిర్యాల స్ట్రాంగ్ రూమ్స్ ను సందర్శించి భద్రత ఏర్పాట్లు లను పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి అధికారులకు సూచనలు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది

ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ,,ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచామని తెలిపారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పహారా కాస్తున్నారు. ఎలాంటి ప్రమాదానికి, అగ్నిప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచాం. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటుంది, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు







ఈ స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర ఒక ఏసీపీ పర్యవేక్షణ లో ఒక సీఐలు, ఇద్దరు ఎస్ఐలతో పాటు ఇతర సిబ్బందితో 24ౖ7 విధులు నిర్వహిస్తున్నారు

సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ మల్లారెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, మంచిర్యాల మహిళ పిఎస్ ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య, ఎస్ఐ లు ఉన్నారు.

# దళితబిడ్డకు ప్రాణం పోసిన నీలిమ ఆసుపత్రి

**-రూ.20 లక్షల వైద్యం ఉచితంగా అందించిన పల్లా**

ప్రజా గొంతుక /బచ్చన్నపేట :

చేతిలో చిల్లి గవ్వలేదు..కనీసం హాస్పిటల్ ఖర్చులకు కూడా డబ్బులు లేవు. అయితేనేం మన రాజేశ్వర్యుడు న్నాడు కథా అనే ధీమా వారిలో ఉంది. మెదడుకు సంబంధించిన వ్యాధితో జనగామ నియోజవర్గ పరిధి బచ్చన్నపేట గ్రామానికి చెందిన ఓ నిరుపేద దళిత బిడ్డ కొన్నేళ్లుగా బాధ పడుతున్నాడు. విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. వివరాలు తెలుసుకున్న పల్లా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే బాధితుడిని నీలిమ హాస్పిటల్ తీసుకెళ్లమని పురమాయించారు. సమాచారం అందుకున్న సిబ్బంది ఆ దళిత బిడ్డకు అన్ని రకాల పరీక్షలను ఉచితంగా చేశారు. దాదాపు రూ.20 లక్షల ఖర్చు అయ్యే బ్రెయిన్ సర్జరీని నీలిమ హాస్పిటల్ వైద్యులు ఉచితంగా అందజేశారు. దీంతో బాధిత కుటుంబం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సార్ ఆ రాజరాజేశ్వ రుడి లెక్క ఆదుకున్నాడని, వారికి తమ కుటుంబం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, షబ్బీర్, జావిద్, అనిల్



,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయం, సమిష్టి కృషితో ఎన్నికలు విజయవంతం: పోలీసులు



మహాదేవపూర్

పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల మండల అధికారులు పోలీసులు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుండి మే 13వ తేదీ వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో మండల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని మండల అధికార పోలీసులు పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని వారు అభినందించారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన మన మండలంలోని తీవ్రవాద ప్రభావిత మడలాలైన ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. పోలింగ్ సమయం ఉదయం 7 నుండి సాయంత్రం 4 గంటల వరకే అయినప్పటికీ ఓటర్లు పెద్ద ఎత్తున ఎండలను సైతం లెక్కచేయక ఓటు హక్కు వినియోగించుకోవడంలో చైతన్యం చాటారని, అందువల్ల గత పార్లమెంటు ఎన్నికల కంటే 3 శాతం అధికంగా పోలింగ్ నమోదు జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులను, అనధికారులను, మండల ప్రజలను, పాత్రికేయులను మండల అధికారి పోలీసులు అభినందించారు.

# " కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ చైర్మన్ పిడమర్తి రవి : జన్మదిన వేడుకలు..





ప్రజా గొంతుక /శంషాబాద్

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి జన్మదినాని పురస్కరించుకొని సోమవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని హుడా కాలనీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నిరుపేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ... పార్టీ ప్రతిష్ట కోసం నిరంతరం శ్రమిస్తూ అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ నేతగా మంచి గుర్తింపు సంపాదించుకున్న వ్యక్తి మాజీ చైర్మన్ పిడమర్తి రవి అని అన్నారు రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గుంటి ప్రవీణ్ కుమార్, ఎండి నజురుద్దీన్, జి. శ్రీధర్, శ్రీనివాస్ యాదవ్,రమేష్,శ్రీనివాస్ గౌడ్, రాజు,ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు...

## మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



**ఎన్ జిఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్**

నెల్లికుదురు:

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేసినట్లు ఎన్ జి ఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపాడు మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో మృతుడు చింతకుంట్ల సోమయ్య మృతి చెందడం పట్ల సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఎన్జీఎఫ్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందించే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఎవరు మృతి చెందిన ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఈ ఎన్జిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో బియ్యం అందించే కార్యక్రమాన్ని గత కొన్ని ఏండ్ల నుండి నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే నీ కుటుంబానికి అందిస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోనడమే ఎన్ జి ఎఫ్ సంస్థ లక్ష్యమని తెలిపారు. చింతకుంట్ల సోమయ్య మృతి చెందడం ఎంతో బాధాకరమని తెలిపారు. ఆయన ఎంతోమందికి సేవ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సేవ చేయడం ప్రతి ఒక్కరు అదృష్టంగా భావించాలని తెలిపారు. అంతేకాకుండా పేద విద్యార్థులను విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధి చెందాలంటే విద్య వైద్య ఆరోగ్యం ముఖ్యమని అందులోనే భాగంగా విద్యార్థులకు ప్రత్యేకమైన క్లాసును ఇప్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్స్ %ాఖ% అజీమ్, వేములకొండ ఉమేష్, రాపాక ప్రవీణ్ కుమార్, సంస్థ సభ్యులు బొల్లు అశోక్, బొల్లు రమణ, చిర్ర వెంకన్న, జెల్ల ఉపేందర్, పెరుమాండ్ల సుమన్, రాపాక నవీన్, ఎండి షరీఫ్, నలమాస శ్రీపాల్, దొంతుల హరీష్, సింగారపు యాకన్న, అక్కెర శ్రీనివాసాచారి కుటుంబ సభ్యులు సైదులు ఉపేందర్ ఎల్లమ్మ ఐలమ్మ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని మరిచి అరాచకాలను ప్రోత్సహిస్తున్నారు: పుట్ట మధుకర్

**- మంత్రికి చిత్తశుద్ద ఉంటే చిన్న కాళేశ్వరానికి నిధులు వచ్చేవి**

**- రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత తీసుకున్నం**

**- కాంగ్రెస్‌పై నమ్మకం కోల్పోయి బీఆర్ఎస్‌నే ఆదరిస్తున్నారు**

**- మీట్ ద ప్రెస్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

– మహాదేవపూర్

పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన మంత్రి ఈ ప్రాంత అభివృద్ధిని మరిచి అరాచకాలను ప్రోత్సహిస్తోండ్లని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోన రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల కాలంలో ఐదేళ్లు పదవి పోయి, మరో ఐదేళ్ల అధికారంలో లేకుండా ఉండి అధికారంలోకి వచ్చిన మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రజాసంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మొసలి కన్నీళ్లు కార్చి అధికారంలోకి వచ్చారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టకుండా ప్రజలను భయాందోళనలకు గురిచేసే విధంగా ఇప్పటి వరకు 35ఎంఎం ట్రయల్ మాత్రమే చూశారు, ఇక ముందు 70ఎంఎం సినిమా చూపిస్తానని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు మాసాల్లో చిన్న కాళేశ్వరం పూర్తి చేసేందుకు నిధులు కేటాయించడం, తాడిచర్ల భూపాలపల్లి రోడ్డు నిర్మాణం కోసం నిధులు తీసుకురావాలనే ఆలోచన చేయలేదన్నారు. ఐదు మాసాల్లో ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆలోచన చేసిఉంటే ఓడేడ్ బ్రిడ్జి కూలిపోయేది కాదని ఆయన అన్నారు. కేవలం మూడు నాలుగు కోట్ల నిధులు తీసుకు రావడంలో మంథని ఎమ్మెల్యే విఫలం అయ్యాడని ఆయన విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్షలు చేయకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులపై రౌడీ షీట్లు ఎలా ఓపెన్ చేయాలని, ఇక్కడ ఉన్న సంపదను ఎలా తరలించాలనే ఆలోచన చేశారని ఆయన వివరించారు. మంథని నుంచి మొదలు మహదేవ్‌పూర్ వరకు ఇసుక అక్రమ రవాణాను ప్రోత్సహించారని, ఎక్కడ చూసినా ఇసుక డంపులే దొరుకుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ఐదు మాసాల కాలంలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టకుండా కాలం వృదా చేశారన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఇక్కడ మంథని ఎమ్మెల్యే ఒక్కటేనని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు.

ఈనాడు ఎన్నికల సమయంలో రాజ్యాంగం మారుస్తారని బీజేపీపై విషప్రచారం చేస్తున్నకాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేలా రాజ్యాంగంపై అవగాహన కల్పించే బాధ్యత తామే తీసుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగం గురించి తెలియక పోవడం మూలంగానే 50ఏండ్లుగా మూడు ఓట్లు ఉన్న ఒక్క కుటుంబం, మూడు వందలు ఉన్న ఒక్క కులం, కాంగ్రెస్ పార్టీ ఇంత పెద్ద సమాజాన్ని ఏలుతోందన్నారు. తాము పట్టుమని పదిమంది ఉన్నా పిడికిలి బిగించి పోరాటంచేస్తామన్నారు. భయానికో ప్రలోభాలకో పదవుల కోసం పార్టీ మారినోళ్లు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, పార్టీ మారినోళ్ల ఇంట్లో పించన్ రావాలన్నా, రైతుబంధు రావాలన్నా, ఇతర పథకాలు రావాలన్నా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమనే విషయాన్ని గుర్తించాలన్నారు. పార్టీ మారినా వారు తల ఎత్తుకునేలా చేసేది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తించాలన్నారు. గ్యారెంటీ పథకాలు, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ ప్రజల్లో విశ్వసం కోల్పోయిందని, ప్రజలు కాంగ్రెస్‌పార్టీపై నమ్మకం లేక బీఆర్ఎస్ పార్టీని ఆదరించారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ప్రజలు మద్దతుగా నిలిచారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నా అధికార పార్టీకి భయపడకుండా పార్టీని కాపాడుకునేందుకు ప్రయత్నం చేసి నిలబడ్డ ప్రతి కార్యకర్తతో పాటు ప్రజాసంక్షేమం, అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయనధన్యవాదాలు తెలిపారు.

# ఈ రాజ్యానుకూల వాదనలు ఎక్కడ్నించి?

'ఈ దేశం నాకేమిచ్చింది అని కాకుండా నేను ఈ దేశానికి ఏమి ఇచ్చాను' అని ప్రతి పౌరుడు భావించాలి అంటూ సత్యానంతరవాదులు కుహనా జాతీయవాదంతో ఆకట్టుకునే నినాదాలు చేస్తారు. 'హక్కుల గురించి కాదు బాధ్యతల గురించి మాట్లాడాలి' అని మరో వాదన ఈ మధ్యకాలంలో మరింత ఎక్కువగా వినిపిస్తోంది. ఈ రెండు వాదనలు రాజ్యం తన విధుల నుండి తప్పించుకోవడానికి రక్షణ కవచంగా నిలుస్తాయి. భావోద్వేగంతో పౌరులు రాజ్యాన్ని ప్రశ్నించకుండా తమ హక్కులను తామే భూస్థాపితం చేసుకునేలా చేస్తాయి. అధికారాన్ని చేపట్టిన సిద్ధాంతరహిత రాజకీయ నాయకులైనా లేదా అధికారాన్ని చెలాయించే బూర్జువా సిద్ధాంతాల అధికారులైనా పై వాదనలతో ఏకీభవిస్తారు. సరిగ్గా అలాంటి కోవలోకే లోక్?సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ ఆంధ్రజ్యోతిలో ఏప్రిల్ 21 నాడు రాసిన వ్యాసం వస్తుంది.



'కేంద్ర ప్రభుత్వం మోకాలు అడ్డుపెట్టడం వలన తాము రాజ్యాంగ బద్ధమైన ఆర్టికల్ 293 ప్రకారం రుణాలను పొందలేకపోతున్నా'మని కేరళ రాష్ట్రం సుప్రీంకోర్టులో వేసిన వ్యాజ్యాన్ని ఉటంకిస్తూ జయప్రకాశ్ నారాయణ ఈ వ్యాసాన్ని రాశారు. ఒక రాష్ట్రం తమ జిడిపి (స్థూల జాతీయోత్పత్తి)లో 40శాతం వరకు రుణాలను పొందవచ్చు అన్న నిబంధనను అనుసరించి కేరళ రాష్ట్రం ఇప్పటికే 36.5శాతం రుణాలను పొందినట్టుగా, అది దేశంలో అన్ని రాష్ట్రాల వారీగా అప్పులను చూసినప్పుడు 11వ స్థానంలో ఉన్నట్లుగా, మొదటి స్థానంలో అరుణాచల్ ప్రదేశ్ స్థూల జాతీయోత్పత్తిలో 53శాతం రుణాలు పొంది ఉన్నట్లుగా పి.ఆర్.ఎస్ లెజిస్లేషన్ రీసెర్చ్ వారు సమర్పించిన నివేదిక అనుసరించి ఫోర్బ్స్ ఇండియా రిపోర్టు 2023%-%24 ఈ మధ్య కాలంలోనే వెలువరించింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన నిర్ణయాధికారంతో కచ్చితంగా రాష్ట్రాలను నిలువరించవచ్చు. రాష్ట్రాలు తమ న్యాయబద్ధమైన అంశాన్ని కోర్టుల ద్వారా పరిష్కరించుకోవచ్చును కూడా.

కేంద్ర రాష్ట్రాల విధివిధానాలకు మాత్రమే పరిమితం కాకుండా జయప్రకాష్ నారాయణ ప్రస్తావించిన ఇతర అంశాలే ఈ సందర్భంగా మరింత కలవరపెడుతున్నాయి. ఎవరి ఖర్చులైనా రోజువారి స్థిర ఆదాయంలోపే ఉండాలి అని చెప్పే వారి మొదటి వాదనను ఒకసారి స్వతంత్ర భారత పునర్నిర్మాణానికి వేసిన తొలి కమిటీ 'బాంబే ప్లాన్'ను ఉటంకిస్తూ పునః పరిశీలించుకుని చూసుకుంటే మంచిది. 'మీ దగ్గర మౌలిక వసతులు లేవు, పారిశ్రామికీకరణ జరగలేదు, ప్రభుత్వానికి ఆదాయం లేదు... ఇన్ని సమస్యలతో స్వతంత్ర దేశాన్ని ఎలా నిర్మించుకుంటారు' అని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం వేసిన ప్రశ్నకి సమాధానం చెప్పడం కోసమే 'బాంబే ప్లాన్' అనే ఎనిమిది మంది సభ్యుల కమిటీని స్వతంత్రం రాకముందే నాటి పెద్దలు వేశారు. ఆ కమిటీ మూడు ప్రతిపాదనలు చేసింది: ఒకటి%-% చిన్న మొత్తాల పొదుపులను సేకరించి మౌలిక వసతులను పెంచుకోవడానికి ఉపయోగించుకోవడంబీ రెండు%-% డెఫిసిట్ ఫైనాన్సింగ్ విధానాన్ని పాటించడం (రుణాలు సేకరించడం)బీ మూడు%-% పన్నుల వసూలు. ఇందులో భాగంగానే రష్యా సహకారంతో భిలాయ్ ఇనుము ఉక్కు కర్మాగారాన్ని, జర్మనీ సహకారంతో రూర్కెలా ఇనుము ఉక్కు కర్మాగారాన్ని, బ్రిటన్ సహాయంతో దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తూ 1950వ దశకంలో పారిశ్రామికీకరణకు పెద్దపీట వేశారు. దానితో పాటుగా బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ రంగాలను జాతీయాకరిస్తూ సేకరించబడిన చిన్న మొత్తాల ద్వారా అనేకానేక ప్రాంతాలలో పారిశ్రామిక వాడలు వెలిసి ఖనిజ సంపదకు సంబంధించి, చమురు ఉత్పత్తికి సంబంధించి వివిధ సంస్థలు ఏర్పాటై ఆర్థిక పటిష్టతకు మూలాలు పడ్డాయి. అదే సందర్భంలో భారీ బహుళార్థ సాధక ప్రాజెక్టులను నిర్మించి వ్యవసాయ రంగానికి, మౌలిక వసతుల కల్పనకు చేయూతనిచ్చారు. అప్పులు సేకరించడమే పాపం అయితే ఈ మాత్రం పునాది పడేదే కాదు.

అప్పులు చేయనిదే ఈ రోజుల్లో ఇల్లు నిర్మించడం దాదాపు అసాధ్యమైన ఒక చిన్న వాస్తవాన్ని రచయిత విస్మరించారు. చేసిన అప్పులు తీర్చడానికి వ్యక్తులకైతే స్థిరమైన ఉపాధి, ప్రభుత్వాలకైతే ఎగవేయబడని న్యాయబద్ధమైన పన్నుల విధానం ప్రధానం. చాలా బాధాకరమైన విషయం ఏమంటే అమాయక మధ్యతరగతి ప్రజల ఆ మాత్రం పొదుపులను కూడా వారికి మిగల్చకుండా స్టాక్ మార్కెట్ అనే మాయా జూదంలోకి లాగి బడా కార్పొరేట్లు నొక్కేస్తూ ఉండే విధానానికి అందరూ వంతపాడతారు. ఎందుకంటే పెట్టుబడి పెట్టిన వారికి నష్టం వస్తే ఆ పెట్టుబడి స్వీకరించిన కంపెనీకి బాధ్యత వహించే అవసరం లేదు కాబట్టి.

కాళేశ్వరం ప్రాజెక్టును ఉటంకిస్తూ అప్పుల్ని పెట్టుబడులకి ఉపయోగిస్తే సరిపోదు ఆస్తుల్ని పెంచడంపై చేసే వ్యయం సద్వినియోగం కావాలి అంటూ మరో అంశంగా జయప్రకాష్ నారాయణ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక రాజకీయ వివాదం అయిన మాట వాస్తవమే. దానిపై ఏకాభిప్రాయ సేకరణ జరగకుండా ఆనాటి ప్రభుత్వం దుందుడుకుగా సాగిన మాట అప్పట్లో చర్చనీయాంశం అయింది. ప్రాజెక్టు నాణ్యత, దానికి అయిన వ్యయం ఖచ్చితంగా చర్చనీయాంశాలే. అయితే భారీ ప్రాజెక్టుల నిర్మాణం, అందులోనూ నీటి నిల్వకు సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణం కచ్చితంగా భవిష్యత్తులో ఫలితాలను ఇవ్వగలదు. ఎందుకంటే ఇంకిపోతున్న భూగర్భ జలాలను పరిరక్షించుకునే అవకాశాలు తక్కువగా ఉన్నచోట నీటి నిలువల ప్రాజెక్టులు అత్యంత అవసరం. వేల కొలది చెరువులు, కుంటలు అన్యాక్రాంతం అయిపోతున్నప్పుడు నీటి నిల్వల సామర్థ్యాన్ని పెంచుకోవడం నేటి ఆవశ్యకత. జూరాల, రామన్‌పాడు ప్రాజెక్టులుబీ శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యాంలు లేకపోతే నేటి హైదరాబాదు నీటికి కటకట లాడాల్సిందే.

ఇక పరిమితికి మించిన అప్పులు చేయరాదు అంటూ ముక్తాయించారు వ్యాసకర్త. ఇది సరైనదే. కానీ కేరళ ప్రభుత్వ అంశంలో గణాంకాలు భిన్నంగా ఉన్నవి. ఎఫ్?ఆర్‌బి?ఎం (ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ బడ్జెట్ మేనేజ్‌మెంట్) నిబంధనలకు లోబడి అప్పులు చేసినట్లుగా పైన పేర్కొన్న నివేదికలు బహిర్గతపరిచాయి. అయినప్పటికీ రాష్ట్రాలపై అజమాయిషీ కేంద్రానికి ఉన్నది. కానీ సమాఖ్య విధానాలను సరిగా అమలుపరచడం లేదన్న వాదన మాత్రమే కాకుండా గత సంవత్సరం దక్షిణాది 4 రాష్ట్రాలన్నీ ఢిల్లీలో తమకు రావాల్సిన పన్నుల వాటా గురించి ఉమ్మడిగా ధర్నా చేయవలసిన దుస్థితి ఏర్పడింది. జీఎస్టీ అమల్లోకి తెచ్చిన తర్వాత సర్‌చార్జి లేదా సెస్సులు విధించే అంశాల సంఖ్య తగ్గినప్పటికీ వసూలు చేసే మొత్తం భారీగా పెరిగింది. ఈ ఒక్క ఏడాదిలోనే సర్‌చార్జి, సెస్‌ల రూపంలో రూ.5.5లక్షల కోట్లు వసూలు చేయబోతున్నట్టుగా కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావించడం జరిగింది. ఇలా వసూలు చేయబడిన సర్‌చార్జీ, సెస్సులలో రాష్ట్రాలకు ఎలాంటి వాటా ఉండకపోవడం ఒక దమన నీతియే! ఆదాయాల ప్రాతిపదిక కాకుండా జనాభా ప్రాతిపదికన ఆశ్రిత పక్షపాతంతో కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు కేటాయించినపుడు మిగతా రాష్ట్రాల అభివృద్ధి కనీసం ఇతర మార్గాల ద్వారానైనా జరగాలిగా. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ అప్పుల ఊబిలో కూరుకుపోలేదని చెప్పడానికి వీల్లేదు. 2011%-% 12లో రూ.45.17లక్షల కోట్ల అప్పు ఉంటే, 2018%-%19లో అది రూ.90.84లక్షల కోట్లకు చేరింది. అది కాస్త 2024%-%25 సంవత్సరానికి గాను 183.67 లక్షల కోట్లుగా ఉన్నది. పరిమితి ఉందో లేదో చూసుకోవాల్సినది కేంద్రం బాధ్యతనే. కానీ లోపభూయిష్టమైన పన్నుల విధానం వల్ల, ముఖ్యంగా పరోక్ష పన్నులను 60 శాతానికి మించి వసూలు చేస్తున్న ఏకైక దేశంగా ఉండడం వల్ల, ధనిక స్వాములు పన్ను రాయితీ పొందడం వల్ల దేశానికి ఈ రుణ భారం తడిసి మోపెడు అవుతుందన్న వాస్తవాన్ని మర్చిపోరాదు.

రాజ్యాన్ని ప్రశ్నించకుండా అది అమల్లోపెట్టే భావోద్వేగపు అంశాలకు ప్రభావితమైనపుడు దాన్ని స్తుతించడంలో భాగంగా ఆర్థిక మూలాలపై సైతం ప్రతిస్పందించడంలో వైఫల్యాలు జరుగుతాయి. అలాంటి వైఫల్యం డాక్టర్ జయప్రకాశ్ నారాయణ గారి వ్యాసంలో కనిపించింది. కచ్చితంగా వారు పునరాలోచిస్తారని భావించాలి.

# -798 నుంచి ం111 పాయింట్లకు

### -దాదాపు 1,000 పాయింట్ల శ్రేణిలో
### ఊగిసలాడిన సెన్సెక్స్

ముంబై: సోమవారం ఆరంభ ట్రేడింగ్‌లో భారీ నష్టాలు చవిచూసిన ప్రామాణిక ఈక్విటీ సూచీలు.. చివర్లో కొనుగోళ్లతో మళ్లీ లాభాల్లోకి మళ్లాయి. సోమవారం నష్టాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. ఒక దశలో 798.46 పాయింట్లు క్షీణించి 71,866.01 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. మధ్యాహ్నం నుంచి హెచ్‌డీఎఫసీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, టీసీఎస్ వంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్లు జరగడంతో సూచీలు కోలుకుని ఒక దశలో సూచీ దాదాపు 200 పాయింట్ల వరకు లాభపడి 72,863.56 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఇంట్రాడేలో దాదాపు 1,000 పాయింట్ల శ్రేణిలో కదలాడిన సెన్సెక్స్.. చివరికి 111.66 పాయింట్ల లాభంతో 72,776.13 వద్ద ముగిసింది. నిఫ్టీ 48.85 పాయింట్ల వృద్ధితో 22,104.05 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 16 లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్ షేరు 3.83 శాతం ఎగిసి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫసీ బ్యాంక్ షేర్లు ఒక శాతానికి పైగా పెరిగాయి. కాగా, త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాలను మెప్పించలేకపోవడంతో టాటా మోటార్స్ షేరు 8.34 శాతం పతనమై సెన్సెక్స్ టాప్ లూజర్‌గా మిగిలింది. బీఎసఈలోని మిడ్‌క్యాప్ సూచీ 0.36 శాతం పెరగగా.. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.23 శాతం తగ్గింది. రంగాలవారీ సూచీల్లో సర్వీసెస్, రియల్టీ, హెల్త్‌కేర్, ఇండస్ట్రియల్స్ ఒక శాతానికి పైగా లాభపడ్డాయి. కన్స్యూమర్ డిస్క్రెషనరీ, టెలికాం, యుటిలిటీస్, ఆటో రంగ సూచీలు మాత్రం నేలచూపులు చూశాయి.

ఇండీజీన్ లిస్టింగ్ అదుర్స్


హెల్త్‌కేర్ టెక్నాలజీ కంపెనీ ఇండీజీన్ లిమిటెడ్ సోమవారం షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసింది. ఐపీఓ ధర రూ.452తో పోలిస్తే, బీఎసఈలో కంపెనీ షేరు 45.95 శాతం ప్రీమియంతో రూ.659.70 వద్ద లిస్టయింది. తొలిరోజు ట్రేడింగ్ ముగిసేసరికి 26.25 శాతం లాభంతో రూ.570.65 వద్ద స్థిరపడింది. దాంతో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.13,614.40 కోట్లుగా నమోదైంది. గతవారంలో ముగిసిన ఇండీజీన్ ఐపీఓకు ఇష్యూ సైజుకు దాదాపు 70 రెట్ల సబ్‌స్క్రిప్షన్ లభించింది.

**రుల్కా ఎలక్ట్రికల్స్ ఇష్యూ ధరల శ్రేణి రూ.223-235**

ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రికల్ సర్వీసెస్ కంపెనీ రుల్కా ఎలక్ట్రికల్స్ ఐపీఓ ఈ నెల 16న ప్రారంభమై 21న ముగియనుంది. పబ్లిక్ ఇష్యూలో విక్రయించనున్న షేర్ల ధరల శ్రేణిని కంపెనీ రూ.223-235గా నిర్ణయించింది. తద్వారా రూ.26 కోట్ల వరకు సమీకరించాలనుకుంటోంది. ఐపీఓ అనంతరం కంపెనీ షేర్లను ఎన్ఎసఈ ఎస్ఎంఈ సెగ్మెంట్ ప్లాట్‌ఫామ్ 'ఎన్ఎసఈ ఎమర్జ్'లో లిస్ట్ చేయనుంది.




# మోదీ ఆస్తుల విలువ ఎంతో తెలుసా?



న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనకున్న ఆస్తుల వివరాలను వెల్లడించారు. రూ.3.02 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని ప్రకటించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థిగా వారణాసిలో ఆయన సోమవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను పొందుపరిచారు. అందులో తన పెట్టుబడులు, స్థిర, చరాస్తులను డిక్లేర్ చేశారు.

: నేను రక్షకుడను.. భగవంతుడే ఒక ప్రత్యేకమైన పనిమీద పంపించాడు

స్వల్పంగా పెరిగిన ఆస్తులు

2014లో మోదీ డిక్లేర్ చేసిన ఆస్తులతో పోల్చుకుంటే 2019లో ఆస్తులు స్వల్పంగా పెరిగాయి. 2014లో తన ఆస్తి విలువ రూ1.66 కోట్లు ఉన్నట్టు ఆయన డిక్లేర్ చేశారు. 2019లో అది రూ.2.51 కోట్లకు పెరిగినట్టు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా, తాజాగా ఆయన ప్రకటించిన ఆస్తుల వివరాల ప్రకారం, రూ.2.67 లక్షలు విలువచేసే నాలుగు బంగారు ఉంగరాలు (ఇన్వెస్ట్‌మెంట్స్) ఉన్నాయి. అదనంగా, రూ.9.12 లక్షలు విలువచేసే నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్స్ (ఎన్ఎస్‌సీ) ఉన్నాయి. ఎన్ఎస్‌సీలో ఆయన పెట్టుబడి 2019లో 7.61 లక్షల నుంచి సుమారు రెండు లక్షలు పెరిగింది. దీనికితోడు, రూ.2.85 కోట్లు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (%ఖీం%) రూపంలో ఉన్నట్టు 2024 అఫిడవిట్ తెలిపింది. అయితే, ప్రధానికి ఎలాంటి భూములు కానీ, ఇల్లు, కారు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు కానీ లేవు. ఆయన చేతిలో రూ.52,920 నగదు మాత్రమే ఉంది. ప్రభుత్వ జీతం, బ్యాంకుల నుంచి వడ్డీలను తన ఆదాయ మార్గాలుగా మోదీ ప్రకటించారు. తన భార్య ఆదాయమార్గాలు తనకు తెలియవని ఆయన తన అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. అలాగే, తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు కానీ, ప్రభుత్వ బకాయిలు కానీ లేవని ఆయన ప్రకటించారు